


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



యాదాద్రి
భువనగిరి

సోమవారం 1 జనవరి 2018



శ్రీరామావతారంలో
యాదాచలేశుడు

- యాదాద్రిలో వైభవంగా అధ్యయనోత్సవాలు...
- ఆలయంలో ఘనంగా ధనుర్మాస పూజలు....
- సాయంత్రం శ్రీవేంకటేశ్వర అలంకారం 14లో...

ఉద్దీపనకు
స్వచ్ఛంద దూతలు

- నకిరేకల్ నియోజకవర్గంలో 101 పాఠశాలల్లో ఎంపిక
- ఐదుగురు చొప్పున 450 గ్రూపులు 2లో...
- పారిశుధ్యం, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన

నూతన జోష్ 2018




భువనగిరిలో నూతన సంవత్సర వేడుకల్లో చిన్నారులు

కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న కోదాడలోని తేజ విద్యార్థినులు

- జిల్లాలో అంబరాన్నంటిన కొత్త సంవత్సర వేడుకలు
- హుషారెత్తించిన యువత కేరింతలు
- అర్ధరాత్రి వరకు మోగిన డీజేలు
- రెస్టారెంట్లు, ఫాంహౌస్‌ల్లో పార్టీలు
- కొత్త ఏడాదిపై.. కోటి ఆశలు..
- అసంపూర్తి పనులకు మోక్షం కలిగేనా..?

గతం ఓ జ్ఞాపకం.. వర్తమానం అనుభూతి.. భవిష్యత్ ఆసక్తి.. ఈ మూడింటి కలయికే జీవితం. కాలగమనంలో కలిసిపోయిన 2017 కొంత మందికి మధురానుభూతులు పంచితే, మరికొందరిని చేదు జ్ఞాపకాల తీరానికి తీసుకెళ్లింది. యుగం ఓ క్షణంలా కరిగిపోతున్న ఈ తరుణంలో మన పరుగు దేనికోసం. ఓ లక్ష్యమంటూ లేని జీవితం వృథా ప్రయాసే అంటారు మేధావులు. పాత సంవత్సరానికి గుడ్‌బై.. చెబుతూ, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.. గడిపే ప్రతి సెకను ఎంతో విలువైందిగా పరిగణించి.. ముందుకు సాగాలని కోరుకుంటూ..

వివరాలు స్ప్రెడ్, 14లో...





ఉద్దీపనకు స్వచ్ఛంద దూతలు

- నకిరేకల్ నియోజకవర్గంలో 101 పాఠశాలల్లో ఎంపిక
- ఐదుగురు చొప్పున 450 గ్రూపులు
- పారిశుధ్యం, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన
- వారానికోసారి ఇంటింటి సర్వే
- 225 మంది మధ్యాహ్నభోజన మహిళలకు ఆప్రాన్లు
- ఏడు నినాదాలతో స్వచ్ఛత పోస్టర్లు



ఎన్ఐఆర్డీ రాజేంద్రనగర్‌లో సమావేశమైన ఉద్దీపన శానిటేషన్ తయారీ మహిళలు





స్వచ్ఛతపై ఇంటింటి సర్వే, చైతన్య ప్రచారం నిర్వహిస్తున్న స్వచ్ఛదూతలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 31: రాష్ట్రంలోనే తొలిసారిగా నకిరేకల్ నియోజకవర్గంలో ప్రారంభమైన 'ఉద్దీపన' మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఆశయంతో జాతీయ గ్రామాణాభివృద్ధి సంస్థ పంచాయతీ రాజ్ (ఎన్ఐఆర్డీపీఆర్) మార్గనిర్దేశంలో రూపుదాల్చిన ఉద్దీపన సమాజ నిర్మాణానికి సంకల్పించింది. ఎన్ఐఆర్డీపీఆర్ డీజీ డాక్టర్ డబ్ల్యూఆర్.రెడ్డి సూచనలతో ఉద్దీపన సమన్వయకర్త ఎన్ఐఆర్డీ పీఆర్‌కు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుకోవెల విజయ్‌కుమార్ 'ఉద్దీపన శానిటేషన్ లీడ్' పేరుతో నూతన కార్యక్రమాన్ని రూపొందించారు. స్వచ్ఛభారత్ కోసం ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేస్తుండగా, వాటిని నిరంతరం వాడేలా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 'స్వచ్ఛ'ంద దూతలను తయారు చేశారు.

విద్యార్థులే స్వచ్ఛ దూతలు...

ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులే స్వచ్ఛ దూతలుగా వ్యవహరించనున్నారు. నియోజకవర్గంలోని 101 ప్రభుత్వ పాఠశాలల్లో ఆసక్తి ఉన్న ఐదుగురు సభ్యులతో 450 గ్రూపులు తయారు చేశారు. మొత్తం 2250 మంది విద్యార్థులు స్వచ్ఛ దూతల అవతారమెత్తారు. పాఠశాలలో చివరి రెండు తరగతుల విద్యార్థులను అందుకు ఎంపిక చేశారు. ప్రాథమిక పాఠశాలలో 4, 5 తరగతుల విద్యార్థులను, ప్రాథమికోన్నత పాఠశాలైతే 6, 7వ తరగతుల విద్యార్థులను, 3వ తరగతి వరకే ఉంటే 3వ తరగతి విద్యార్థులను ఎంపిక చేశారు.

దూతల కర్తవ్యం...

ఉద్దీపన కింద స్వచ్ఛ దూతలుగా ఎంపికైన విద్యార్థులకు వారి గ్రామాల్లోనే ఒక్కొక్కరికి ఓ ఇంటిని కేటాయించారు. ప్రతీ వారానికో రోజు విద్యార్థులు వారికి కేటాయించిన ఇంటికి స్వచ్ఛత, శుభ్రత నినాదాల ప్లకార్డులు చేతబట్టి వెళ్తారు. ఎన్ఐఆర్డీపీఆర్ రూపొందించిన ప్రశ్నావళి మేరకు వివరాలు నింపుతారు. ఇలా మూడు నెలల పాటు నెలకు ఐదు రోజుల చొప్పున ఒక ఇంటికి 15 పర్యాయాలు వెళ్లి మరుగుదొడ్డి నిర్వహణ, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారం తీసుకునే సమయంలో చేతులు శుభ్రపర్చుకోవడం, చేతి, కాలి వేలి గోర్లను తొలగించడం తదితర విషయాలను ఆరా తీస్తారు. ఈ సర్వే వివరాలను మాస్టర్ ట్రైనర్‌గా శిక్షణ పొందిన ఉపాధ్యాయుడికి నివేదిస్తారు.

నెలకో పర్యాయం స్మార్ట్ వాక్...

ప్రతీ వారం స్వచ్ఛ దూతల ఇంటింటి సందర్శనతో పాటు నెలకో పర్యాయం గ్రామంలో స్మార్ట్ వాక్ నిర్వహిస్తారు. ఈ స్మార్ట్ వాక్ ద్వారా గ్రామంలోని ప్రతీ వీధిని సందర్శించి బహిరంగ మలవిసర్జన ప్రాంతాలను గుర్తిస్తారు. చెత్తా చెదారాలను వీలైతే తొలగించడం లేదంటే పంచాయతీ దృష్టికి తీసుకెళ్లడం చేస్తారు.

స్మార్ట్ వాక్ సమయంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, గ్రామంలోని యువజన స్వచ్ఛంద సంస్థల సభ్యులు కూడా పాల్గొనే అవకాశముంది. అందుకోసం ఇప్పటికే ఎన్ఐఆర్డీ రూపొందించిన ఏడు రకాల స్వచ్ఛ నినాదాలతో కూడిన 750 వాల్‌పోస్టర్లు ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో ప్రదర్శిస్తున్నారు.

225 మంది మహిళలకు ఆప్రాన్లు...

పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథక నిర్వహణపై ఎన్ఐఆర్డీ బృందం సమగ్ర పరిశీలన చేసింది. అనారోగ్యానికి తావిచ్చే పరిస్థితులను గుర్తించి నివారణోపాయాలను ఉద్దీపన చైర్మన్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు సూచించగా, నియోజకవర్గ వ్యాప్తంగా మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న 211 మంది మహిళలతో పాటు 14 మంది పొదుపు సంఘాల మహిళలకు మొత్తం తొలిదఫా 225 ఆప్రాన్లు (కిచెన్‌గౌన్) అందజేయనున్నారు. ఆప్రాన్‌తో పాటు తలకు ధరించే టోపీ, చేతి గ్లౌజ్‌లు ఈ కిట్‌లో ఉంటాయి. ఇలా ఒక్కో కిట్టుకు రూ.500ల చొప్పున అయ్యే ఖర్చు రూ.1లక్ష 12 వేల 500ను ఎమ్మెల్యే, మరికొంత ఎంటీఆర్‌డీఎస్ సంస్థ భరిస్తోంది. వీటిని కలెక్టర్ ద్వారా త్వరలో అందజేయనున్నారు.

టర్బోసాఫ్ బ్రాండ్ పేరిట ఉద్దీపన శానిటేషన్ వాస్తువులు...

ఉద్దీపన కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ ఉత్పత్తుల తయారీపై ఇప్పటికే శిక్షణ పొందిన మహిళలు రూపొందించిన ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. టర్బోసాఫ్ బ్రాండ్ పేరిట ఉద్దీపన మహిళలు ఉత్పత్తి చేసిన సుమారు రూ.50వేల విలువైన వైట్ పినాయిల్, బాత్‌రూం క్లీనర్, హర్పిక్, వంట పాత్రలు శుభ్రపరిచే లిక్విడ్ విక్రయానికి సిద్ధంగా ఉంది. మరో రూ.50వేల విలువైన వస్తువులు ఉత్పత్తి దశలో ఉన్నాయి. ఈ మొత్తాన్ని గ్రామ సమాఖ్యల ద్వారా సంబంధిత మహిళలు రుణ సౌకర్యాన్ని పొందారు. వాటి అమ్మకాలు పెరిగితే భవిషత్‌లో నియోజవర్గంలోని ఆరు మండల కేంద్రాల్లో ఔట్‌లెట్లు తెరిచేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సూర్యతేజ ప్రతిభ

యాదాద్రి రూరల్, డిసెంబరు 31: రాష్ట్ర స్థాయి కంగ్‌ఫూ కరాటే ఛాంపియషిప్ పోటీల్లో గుట్టకు చెందిన దూడల సూర్యతేజ తన ప్రతిభచూపి తృతీయ స్థానంలో నిలిచాడు. హైదరాబాద్ బీహెచ్‌ఈఎల్‌లో డిసెంబర్ 30న షావోలిన్ మార్షల్ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో నాలుగో రాష్ట్ర స్థాయి కంగ్‌ఫూ కరాటే ఛాంపియషిప్ పోటీలు నిర్వహించారు. సీనియర్ బాలుర కలర్స్ బెల్ట్స్ స్పారింగ్ విభాగంలో పాల్గొని తృతీయ స్థానంలో గెలుపొంది మెడల్ కైవసం చేసుకొని ధ్రువీకరణ పత్రం పొందాడు. సూర్యతేజను అకాడమీ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, గ్రాండ్ మాస్టర్ శివకోఠి, మాస్టర్ ఎర్ర మహేష్ అభినందించారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

ఆలేరు, డిసెంబరు 31: ఆలేరు సమీపంలోని అయ్యప్ప సన్నిధానంలో ఆదివారం హరిహరపుత్రుడు అయ్యప్పస్వామి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. సన్నిధానానికి చెందిన గరికపాటి సత్యనారాయణగురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమానికి అయ్యప్ప మాలధారులతో పాటు సివిల్ భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా విఘ్నేశ్వర స్వామికి పూజలు జరిపారు. అనంతరం అయ్యప్ప విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం జరిపించారు. పూలు, పండ్లతో ఏర్పాటు చేసిన 18 మెట్లపైన అయ్యప్ప స్వామితో పాటు కుమార, విఘ్నేశ్వరస్వామి విగ్రహాలు ఏర్పాటు చేసి జ్యోతులు వెలిగించారు. అయ్యప్ప శరణుఘోషలతో భజనలు చేశారు. హారతి పూజతో కార్యక్రమాలు ముగించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందచేయడంతో పాటు భిక్ష నిర్వహించారు. జడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్, ఎంపీటీసీ చింతకింది మురళి, బీజేపీ నాయకులు కావటి సిద్దిలింగం పలువురు పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. మహేందరశర్మ నేతృత్వంలో పూజలు జరిగాయి. కార్యక్రమంలో గురుస్వాములు సరాబు లక్ష్మణ్,



అయ్యప్పస్వామి మహాపడిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

ఎలుగల చంద్రం, మందనపల్లి నాగరాజు, సన్నిధానం గురుస్వాములు గుమ్మడి ఆంజనేయులు, బెలిదే కాశినాథ్, సందీప్, పాశికంటి సోమయ్య, సముద్రాల సంతోష్, పల్లె శ్రీనివాస్, ప్రభాకర్, సంతోష్, శ్రీశైలం, రాజేశ్, నరేశ్, రఘు , నవీన్ పాల్గొన్నారు.

నేడు ఆరుట్ల కమలాదేవి వర్ధంతి

ఆలేరు, డిసెంబరు 31: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఆరుట్ల కమలాదేవి వర్ధంతిని వారి స్వగ్రామమైన ఆలేరు మండలం కొలనుపాకలో సోమవారం నిర్వహిస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి చెక్క వెంకటేష్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర నాయకులు కందిమల్ల ప్రతాప్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గోద శ్రీరాములు , పలువురు హాజరవుతున్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు హాజరై కమలాదేవికి ఘన నివాళులర్పించాల్సిందిగా కోరారు.

జాతీయస్థాయి జూడో పోటీలకు
వెంకిర్యాల విద్యార్థి ఎంపిక

బీబీనగర్, డిసెంబరు 31: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఢిల్లీలో 2 నుంచి 9వ తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి జూడో పోటీలకు బీబీనగర్ విద్యార్థిని ఎంపికైంది. మండలంలోని వెంకిర్యాల గ్రామంలోని సాయిమోజిత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని భావనశ్రీ అండర్-14, 23 కేజీల విభాగంలో తెలంగాణ రాష్ట్రం తరపున ఆడేందుకు ఎంపికైనట్లు నల్లగొండ ఉమ్మడి జిల్లా జూడో అసోసియేషన్ కార్యదర్శి ఎస్‌కె పర్వేజ్ తెలిపారు. విద్యార్థిని ఎంపికపై పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మం హర్షం వ్యక్తం చేశారు.



కోచ్ పర్వేజ్‌తో భావన శ్రీ

ఆలేరు

'మండలంలో కురుమ యువజన విద్యార్థి కమిటీలు వేయాలి'

ఆలేరు, డిసెంబరు 31: మండలంలోని అన్ని గ్రామాల్లో కురుమ సంఘం ఆధ్వర్యంలో యువజన విద్యార్థి సంఘాలకు కమిటీలు వేయాలని కురుమ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వస్పరి లింగస్వామి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కమిటీలు కురుమల ఐక్యతకు పని చేస్తాయని తెలిపారు. సమావేశంలో సంఘం మండల, పట్టణ అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య, జూకంటి బీరప్ప, నాయకులు జెల్లి నర్సింహులు, కర్రె ఎల్లయ్య, సిద్దులు, గుండె సంపత్, జూకంటి బాబు, జహంగీర్, సంతోష్, వెంకటేశ్, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

వార్తలు

జైనదేవాలయాన్ని సందర్శించిన డీసీపీ

ఆలేరు, డిసెంబరు 31: మండలంలోని కొలనుపాకలో ఉన్న జైనాలయంతో పాటు సోమేశ్వర ఆలయాన్ని డీసీపీ రామచంద్రారెడ్డి ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో డీసీపీకి స్వాగతం పలికి సన్మానించారు. ఆయన వెంట పలువురు పోలీసు అధికారులు, ఎస్ఐలు ఉన్నారు.

ఏబీవీపీ మండల కన్వీనర్‌గా సాయిశివ

ఆత్మకూరు(ఎం), డిసెంబరు 31: ఏబీవీపీ మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన ఏబీవీపీ కార్యకర్తల సమావేశంలో సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదిరె మధు, బట్టు క్రాంతి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏబీవీపీ మండల కన్వీనర్‌గా నాతి సాయిశివ, కోకన్వీనర్ బోడ రాజు, బాగ్ కోకన్వీనర్ ఎస్.ప్రశాంత్, హాస్టల్ కన్వీనర్ నాతి ఉదయ్ కుమార్, సంయుక్త కార్యదర్శి చెరుకు వెంకటేష్, కళాశాలల ఇన్‌చార్జిగా విజయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సేవాదళ్ పట్టణ ఆర్గనైజర్ సెక్రటరీగా ఆసీఫ్

భువనగిరి రూరల్, డిసెంబరు 31: భువనగిరి పట్టణానికి చెందిన ఆసీఫ్‌ను సేవాదళ్ పట్టణ ఆర్గనైజర్ సెక్రటరీగా నియమిస్తూ ఆదివారం జిల్లా సేవాదళ్ చైర్మన్ పిట్టల బాల్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆసీఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో తన వంతుగా భాగస్వామవుతానని అన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఆత్మకూరు(ఎం), డిసెంబరు 31: గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నాయకులు కృషి చేయాలని సింగారం గ్రామయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి కిరణ్ కోరారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ ఆధ్వర్యంలో ముద్రించిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం సింగారం గ్రామంలో ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు బి.వెంకన్న, కార్యదర్శిగా కె.సుభాష్, రామాచారి, సుధాకర్, ప్రవీణ్, ప్రవీణ్‌రెడ్డి, కరుణాకర్, లక్ష్మణ్, మహేష్, సాయికుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడమే లక్ష్యం

» డీసీసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బూడిద భిక్షమయ్య గౌడ్

ఆలేరు, డిసెంబరు 31: రానున్న ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని గొలనుకొండ, శర్బనాపురం గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రతులతో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. గొలనుకొండలో గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఏజెండా విధానాలతో పాటు అధికారంలోని టీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న పాలన సాగడం లేదని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి నియంతృత్వ, నిరంకుశ పాలన సాగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ 2019 ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీతో పాటు వ్యవసాయానికి కావల్సిన ఎరువులు ఉచితంగా అందజేస్తామని, అన్నారు. నిరుద్యోగులకు ఏటా లక్ష ఉద్యోగాలు, ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగులకు రూ. 3వేలు భృతి కల్పిస్తామన్నారు. ఆసరా పింఛన్లను రూ. 2 వేలకు పెంచుతామని చెప్పారు. సమావేశంలో నాయకులు హరినాథ్, దశరథ, విజయకుమార్, ఎజాజ్, జైనుద్దీన్, వెంకటస్వామి, శ్రీకాంత్, సంతోష్, బాబా, మల్లేశ్ పాల్గొన్నారు.



ఆలేరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భిక్షమయ్యగౌడ్



గుట్టలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఒకే ధపాలో రూ.2లక్షల రుణమాఫీ

తుర్కపల్లి: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఒకే దఫాలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని గొల్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఇంటింటా కాంగ్రెస్ మేనిఫెస్టో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, ఎంపీటీసీ రాజయ్య, బద్దూనాయక్, నాయకులు బిచ్చునాయక్, చంద్రయ్య, వెంకటేశ్‌యాదవ్, బాలకృష్ణ, కిషన్, భాస్కర్‌నాయక్, రా ములునాయక్, రాజిరెడ్డి, దూప్‌సింగ్‌నాయక్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో పుంజుకుంటున్న కాంగ్రెస్

యాదాద్రిరూరల్: రోజురోజుకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటోందని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి మరింత బలోపేతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తయారు చేసిన క్యాలెండర్‌ను ఆదివారం గుట్టలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 2019లో జరిగే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తోందని మండల పట్టణ అధ్యక్షుడు బీర్ల ఐలయ్య, గుండ్లపల్లి భరతగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కలకుంట్ల బాలనర్సయ్యగౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు తంగళ్లపల్లి సుగుణాకర్, గంధమల్ల నాగయ్యగౌడ్, చీర శ్రీశైలం, దుంబాల వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌గౌడ్, నర్సింహగౌడ్, కేశవులు, నర్సింహ, హరిశంకర్ పాల్గొన్నారు.

తల్లికి కొరివి పెట్టిన కూతుళ్లు

ఆలేరు, డిసెంబరు 31: తీవ్ర అనారోగ్యంతో మరణించిన కన్నతల్లికి కూతుళ్లు తలకొరివి పెట్టారు. ఈ సంఘటన ఆదివారం ఆలేరులో సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళితే.... పట్టణంలోని క్రాంతినగర్‌లో నివాసముంటున్న పబ్బూరి పూజిత (45) తీవ్ర అనారోగ్యంతో మృతిచెందింది. ఆమెకు ఇద్దరు కూతుళ్లు రమ్యశ్రీ, సావిత్రి ఉన్నారు. భర్త ఆంజనేయులు 13 ఏళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. మండలంలోని దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన పూజిత భర్త మరణానంతరం ఆలేరులో కూలి పనులు చేసుకుంటూ కూతుళ్లను పోషిస్తూ చదివిస్తుంది. ఇటీవల ఆమె తీవ్ర అనారోగ్యానికి గురైంది. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆదివారం మరణించింది. తనయులు లేకపోవడంతో ఇద్దరు కూతుళ్లు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ జన్మనిచ్చిన తల్లికి కొరివిపెట్టి రుణం తీర్చుకున్నారు. తల్లి మరణంతో అనాథలైన కూతుళ్లు విలపిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది. సాయంత్రం పూజితకు కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.



దహన సంస్కారాల కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

విప్‌ను కలిసిన మహిళా నాయకులు

రాజాపేట, డిసెంబరు 31: ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లో ఆదివారం రాజాపేట మహిళా నాయకురాలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఎమ్మెల్యే కేక్‌ను కట్ చేశారు. రాజాపేట సమస్యలను వివరించి పరిష్కరించాలని వారు ఆమెను కోరారు. కార్యక్రమంలో నాయకురాలు ఆడెపు రమాదేవి, మాడోతు రాణి, డొంకెన్న కేశమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ కాలె సుమలత తదితరులు ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న విప్ సునీత

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

మోటకొండూర్, డిసెంబరు 31: మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన హోటల్ దేవేంద్ర కూరుతు సరిత (26) గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ పరిరక్షణ సమితి కన్వీనర్ కల్లూరి రాంచంద్రారెడ్డి వారి కుటుంబానికి అండంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు తెలంగాణ పరిరక్షణ కమిటీకి చెందిన నాయకులు ఆదివారం మృతురాలి తల్లిని కలిసి కల్లూరి పంపిన రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో టీపీఎస్ నాయకులు పంజాల ఐలయ్య, వంగాల శేఖర్‌గౌడ్, గడ్డం మధు, ఉదయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

ఆలేరు, డిసెంబరు 31: మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన పేద వృద్ధులకు గ్రామాభివృద్ధిదాత కోఆపరేటివ్ బ్యాంకు జిల్లా మాజీ డైరెక్టర్ జనగాం ఉపేందర్ రెడ్డి ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

దోసకాయ 24, సొరకాయ 10, టమాట 10, చిక్కుడు 40, క్యాప్సికం 48, మిర్చి (సన్న) 36, మిర్చి(దొడ్డు) 40, క్యారెట్ 60, క్యాబేజీ 40, బెండకాయ 40, దొండకాయ 36, చామగడ్డ 38, బీరకాయ 50, కాకరకాయ 40, ఆలుగడ్డ 16, వంకాయ 12, బీట్‌రూట్ 60, గోకర 48, బీన్స్ 60, ఉల్లిగడ్డ తెల్లది 30, ఎర్రది 32.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట
లక్ష్మి - హలో

రేపు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

భువనగిరిరూరల్, డిసెంబరు 31: హైదరాబాద్ నుంచి జిల్లాకు నీటి సరఫరా జరిగే ప్రధాన పైప్‌లైన్ల మరమ్మతుల కారణంగా జిల్లాలోని 11 మండలాల్లో జనవరి 2వ తేదీన మిషన్ భగీరథ పథకంలో నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి తెలిపారు. జిల్లాలోని బొమ్మలరామారం, తుర్కపల్లి, రాజాపేట, ఆలేరు, బీబీనగర్, వలిగొండ, భువనగిరి, ఆత్మకూరు(ఎం), యాదగిరిగుట్ట, మోటకొండూరు, పోచంపల్లి మండలాల్లో నీటి సరఫరా జరగదని తెలిపారు. నీటి సరఫరాలో జరుగుతున్న ఒక రోజు అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

ఘనంగా నూతన
సంవత్సర వేడుకలు

మోటకొండూర్, డిసెంబరు 31: మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఆదివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని స్కూళ్లు, రాజకీయ పార్టీలు, వివిధ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పలుచోట్ల యువత డ్యాన్స్‌లు, ఆటాపాటలతో సంబరంగా గడుపుతూ నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. మండలకేంద్రానికి చెందిన గణేష్‌నగర్, శివయూత్‌కు చెందిన యువకులు భూమండ్ల మహేశ్, నాగరాజు, ఉమామహేశ్, నరేష్, శ్రీకాంత్, లోడె మధు, శ్రీను, నరేశ్, వెంకటేశ్ కేక్ కట్ చేశారు. అదే విధంగా అమ్మనబోలు గ్రామంలో అమ్మ యూత్ అధ్యక్షుడు మల్ల కృష్ణ, ఉపాధ్యక్షుడు ప్రవీన్, వర్టూరు గ్రామంలో వివిధ పార్టీల నాయకులు గువ్వ ఎల్లయ్య పద్మారెడ్డి, పల్లె వెంకన్న, మచ్చేందర్ తదితరులు నూతన సంవత్సర సంబురాలు నిర్వహించారు.

ఓటు హక్కు కలిగి ఉండాలి

మోటకొండూర్, డిసెంబరు 31: గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కును కలిగి ఉండాలని కాటేపల్లి సర్పంచ్ ఏనుగు లక్ష్మీనాగిరెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన ఓటరు గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమంలో ఆమె పా ల్గొని మాట్లాడారు. ఓటర్ జాబితాలో పేరు లేనివారు, తప్పులు ఉంటే సవరణ చేయడానికి డీఎల్‌వోలను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పచ్చిమట్ల మదార్‌గౌడ్, ఆశా కార్యకర్త సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వ వైభవం తీసుకువస్తాం

బీబీనగర్, డిసెంబరు 31: వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి టీడీపీకి పూర్వ వైభవం తీసుకువస్తామని టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కుందారపు కృష్ణాచారి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. త్వరలోనే టీడీపీ గ్రామ కమిటీలను పూర్తి చేసి గ్రామ గ్రామాన టీడీపీ జెండా కార్యక్రమాలు చేపడుతామన్నారు. స్థానిక సమస్యలు, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడంతో పాటు పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో పోచంపల్లి మాజీ ఎంపీపీ దానయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సురుకంటి జంగారెడ్డి, నాయకులు బచ్చు శ్రీనివాస్, వెంకటేశ్వర్‌గౌడ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ నెల్లుట్ల చంద్రహాస్, నాయకులు లాలయ్యగౌడ్, దస్తగిరి, రమేశ్, సురేష్‌గౌడ్, పోచయ్య, సంజీవరావు, సాయిలుగౌడ్, నాగేష్‌గౌడ్, రామచందర్, రంగయ్యగౌడ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణాచారి

మాదిగలు చైతన్యంతో ముందుకు సాగాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భువనగిరిరూరల్, డిసెంబరు 31: మాదిగ, మాదిగ ఉపకులాలు విద్య, ఓటు రెండు కళ్లుగా చేసుకొని చైతన్యంతో ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి చింతల శంకర్ కోరారు. ఆదివారం స్థానిక రహదారి బంగ్లాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీలకు ఆత్మగౌరవం, అభివృద్ధి, అధికారం లేనిది రాజ్యాధికారం చేతికందని అన్నారు. హక్కుల కోసం సమష్టిగా ఉద్యమించాలన్నారు. ఈ నెల 6, 7 తేదీల్లో నాగార్జునసాగర్‌లో నిర్వహించే ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షుడు సిలివేరు నర్సింగ్‌రావు, మండల అధ్యక్షుడు ఇటుకాల శ్రీనివాస్, నాయకులు చుక్క పద్మయ్య, సీతారాములు, సుగణమ్మ, క్రాంతి, లాలయ్య, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో విఫలం

ఆలేరు, డిసెంబరు 31: రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని బీజేవైఎం జిల్లా కార్యదర్శి దయ్యాల కుమారస్వామి అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పనలో ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బీజేవైఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలేరులో చేపట్టిన కార్యకర్తల దీక్షలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వస్తే నిరుద్యోగులకు ఏటా లక్ష ఉద్యోగాలు వస్తాయని చెప్పిన కేసీఆర్ మూడేళ్లయిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలన్నారు. దీక్షకు బీజేపీ జిల్లా నాయకులు కావటి సిద్ధి లింగం, జంపాల శ్రీనివాస్, చిరిగె శ్రీనివాస్, మండల అధ్యక్ష, కార్యదర్శులు తునికి దశరథ, పి.మహేష్, వడ్డెమాను కిషన్, ఆంజనేయులు సంఘీభావం తెలిపారు. దీక్షలో బీజేవైఎం ఉపాధ్యక్షుడు గుండె సంపత్, నాయకులు ఐడియా శ్రీనివాస్, కో కన్వీనర్ కూళ్ల సిద్దులు, నాయకులు అయిలి సందీప్, నేరెళ్ల రాజు, అయిలి శివ, మహేష్, చిన్నం వెంకటేష్, కర్రె జగన్ పాల్గొన్నారు.


రాజాపేటలో జరిగిన దీక్షలో పాల్గొన్న బీజేవైఎం నాయకులు

రాజాపేట: నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, గవ్వల సిద్దేశ్వర్, బాల్‌రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతికి పలువురి సంతాపం

రాజాపేట, డిసెంబరు 31: మండలంలోని బొందుగుల మాజీ సర్పంచ్ గొల్లూరి రాజనర్సయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఆదివారం తెలంగాణ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ కల్లూరి రామచంద్రారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు, మీర్‌పేట కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు గుంటి మధుసూదన్‌రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. మచ్చ లేని నాయకుడిగా గుర్తింపు పొందాడని పలువురు పేర్కొన్నారు.

సంక్షిప్తం

బంగారు తెలంగాణ సాధనలో మహిళలదే కీలకపాత్ర

భువనగిరిరూరల్, డిసెంబరు 31: బంగారు తెలంగాణ సాధనలో మహిళలదే కీలకపాత్ర అని టీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు దుర్గపతి చంద్రమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని నందనం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సీఎం కేసీఆర్ మహిళల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామశాఖ నూతన మహిళా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా సర్పంచ్ నాగెల్లి మాధవి, ఉపాధ్యక్షురాలు కొండాపురం నాగమ్మ, కార్యదర్శిగా నాంపల్లి రేణుక, సహాయకార్యదర్శి సిద్దగోని కవిత, కోశాధికారి సిద్దగొని లలిత, సభ్యులను ఎన్నుకున్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

భువనగిరిరూరల్, డిసెంబరు 31: భువనగిరి పట్టణంలోని సెయింట్ జోజప్ప చర్చిలో ఆదివారం చర్చి ఫాదర్ జోజీ 150 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరపేదలు, అనాథలు చలి తీవ్రతతో బాధపడుతుండగా తమవంతుగా దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చర్చి కౌన్సిలర్స్ చిన్న బత్తిని మత్యాస్, శీలం అర్లయ్య, పసల సంతోష్, బందనాదం మర్రయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న కల్యాణ్

పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

భువనగిరి క్రైం: డిసెంబరు 31: పోటీతత్వ సమాజంలో లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదల ,అంకిత భావంతో విద్యార్థులు చదవాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు వేణు కల్యాణ్ చెప్పారు. ఆదివారం భువనగిరి మదర్‌థెరిస్సా హైస్కూల్‌లో విద్యార్థులకు చదువులో రాణింపుపై అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ బీసన్నకు సన్మానం

రాజాపేట, డిసెంబరు 31: రాజాపేట మండల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేసిన బీసన్నకు పదోన్నతి రావడంతో ఆయన్ను ఆదివారం తెలంగాణ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ కల్లూరి రామచంద్రారెడ్డి, 1991-92 ఎస్సెస్సీ బ్యాచ్, కెమిస్ట్ అండ్ డగ్గిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 1-1-2018

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ

ఇండేన్ డిసెంబరు 30వ తేదీ వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ కోసం 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ 16, సొరకాయ 10, టమాట 8, చిక్కుడు 38, క్యాప్సికం 36, గోకరకాయ 34, మిర్చి(లావు) 32, మిర్చి(సన్న) 30, క్యారెట్ 44, క్యాబేజీ 14, బిన్నీస్ 26, బెండకాయ 34, దొండకాయ 24, పొట్లకాయ 22, చామగడ్డ 26, కాకరకాయ 26, బీరకాయ 30, ఆలుగడ్డ 16, ఉల్లిగడ్డ 40, కీర 20, ఉల్లి పొరక 14, వంకాయ14.

సినిమాలు

భువనగిరి
ఓంకార్- ఒక్క క్షణం
వసుంధర- హలో
భద్రాద్రి - ఎంసీఏ
కేజేఆర్- టెన్

సంక్షిప్తం



యాదయ్య మృతదేహం

తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడి మృతి

బీబీనగర్, డిసెంబరు 31: తాటి చెట్టుపై నుంచి గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని కొండమడుగు సమీపంలోని జియాపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్‌ఐ సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గీత కార్మికుడు మేకల యాదయ్య (60) రోజూ వారిగా కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారీ కిందపడ్డాడు. స్థానికులు యాదయ్యను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

ప్రజాభారతి సాహితీ సంస్థ కార్యవర్గం

మోత్కూరు, డిసెంబరు 31: మోత్కూరు ప్రజాభారతి సాహితీ, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ సభ్యులు ఆదివారం స్థానిక గ్రంథాలయంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాంబోజు మహేందర్, ఉపాధ్యక్షుడిగా మోత్కూరు బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శిగా గుమిడెల్లి వెంకన్న, కోశాధికారిగా బోళ్ల హన్మంతు, సాంస్కృతిక కార్యదర్శిగా కోమటి మత్స్యగిరి, ప్రచార కార్యదర్శిగా నూరోజు భాస్కరాచారి, మహిళా కార్యదర్శిగా మధ్రి జయశ్రీ, సాహితీ సమన్వయకర్తగా మొగుళ్లపల్లి సోమయ్యతో పాటు మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులను, నలుగురు సలహాదారులను ఎన్నుకున్నారు.

నూతన సంవత్సరంలో విజయాలు సాధించాలి

మోత్కూరు, డిసెంబరు 31: నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు విజయాల దిశగా పయనించాలని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నిత్యం ఉండే కరెంటు కోతలను అధిగమించి నూతన సంవత్సరం నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న సీఎం కేసీఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీ‌ష్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

యాదాద్రిక్షేత్రానికి నూతన శోభ..

- స్వామివారి దర్శనాలకు ప్రత్యేక ఏర్పాట్లు....
- కొండపైకి ఉచిత రవాణా సదుపాయం....
- ఆలయ వేళల్లో మార్పులు...



గుట్టపైన తనిఖీలు చేస్తున్న బాంబ్ స్క్వాడ్

యాదాద్రి టౌన్, డిసెంబరు 31: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో, పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నూతన సంవత్సర ఆరంభం రోజున భక్తుల రద్దీకి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 1 నూతన సంవత్సరం స్వామివారిని దర్శించుకుంటే.... ఏడాదంతా సుఖసంతోషాలతో గడుస్తుందనే విశ్వాసంతో వేలాదిగా భక్తులు క్షేత్ర సందర్శనకు తరలివస్తారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా దర్శన, ప్రసాదాలను ఏర్పాటు చేసినట్లు ఈవో గీతారెడ్డి తెలిపారు. రద్దీ దృష్ట్యా భక్తులకు విక్రయించే ప్రసాదాల్లో కొరత రాకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యం కోసం బాలాలయంలో పులిహోర ప్రసాదముతో పాటు 50 కిలోల లడ్డూ ప్రసాదాలను క్యూలైన్లలో వితరణ చేయనున్నట్లు తెలిపారు. స్వామివారి అన్నదానమును 1,000 మంది భక్తులకు జరిపే విధంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా నాలుగు ప్రసాదాల విక్రయ కౌంటర్లను ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. క్యూలైన్లలో తాగునీటి సరఫరా, అవసరమైన ప్రదేశాలలో శామియానాలు, టెంట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉంచుతున్నట్టు ఆమె తెలిపారు. కొండపైన పార్కింగ్ సమస్య కారణంగా 31వ తేదీ రాత్రి నుంచి నాలుగు చక్రాల వాహనాలను కొండపైకి అనుమతించడం లేదని, వాహనాలను కొండకింద తులసి కాటేజ్ ప్రాంతంలో పార్కింగ్‌కు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కొండకింది నుంచి కొండపైకి భక్తుల ప్రయాణ సదుపాయం కోసం డిసెంబరు 31న, జనవరి 1న ఉచితంగా దేవస్థానం మినీబస్సును నడువనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులను భక్తుల సౌకర్యార్థం నడుస్తాయని ఆమె తెలిపారు.

ఇతర సేవల నిర్వహణ...

కల్యాణకట్టను ఉదయం 4.00 గంటల నుంచి రాత్రి 9.00 గంటల వరకు భక్తుల సౌకర్యార్థం తెరిచి ఉంటుందన్నారు. దేవస్థాన పరిసరాలలో ప్రైవేటు వ్యక్తుల, ప్రకటనల ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటును నిషేధం విధించారు. అవసరమైన ప్రదేశాలలో భక్తుల సౌకర్యార్థం సూచిక బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. క్యూలైన్లలో మంచినీటి సౌకర్యం, తదితర ఏర్పాట్లు చేయనున్నారు. భక్తుల సౌకర్యం కోసం వాహన పూజల నిర్వహణ సమయాలను మార్పు చేశారు. జనవరి 1న ఉదయం నుంచి రాత్రి 9:00 గంటల వరకు నిర్వహించనున్నారు.

భక్తుల సౌకర్యార్థం కొండపైన ఆయుర్వేద వైద్యబృందంతో ఉదయం నుంచి రాత్రి వరకు వైద్య సేవలు నిర్వహిస్తారు. అదేవిధంగా నూతన సంవత్సర క్యాలెండర్లు, దేవస్థాన డైరీలను విక్రయించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించారు.

రద్దీ దృష్ట్యా బందోబస్తు ఏర్పాట్లు...

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నూతన సంవత్సరం పురస్కరించుకొని వచ్చే భక్తుల తాకిడి దృష్ట్యా ఏసీపీ సముద్రాల శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలోని పోలీసు బలగాలు ప్రత్యేక నిఘాతోపాటు భద్రతను పటిష్టం చేశారు. ప్రత్యేక బలగాలతో కొండపైన పహరా పాటు ఆలయ మాడ్ రోడ్లు తదితర ప్రాంతాల్లో నిరంతర నిగాను ఏర్పాటు చేశారు. నిరంతర సోదాలను ఆదివారం అర్ధరాత్రి నుంచే చేపట్టనున్నట్లు మద్యం సేవించి వాహనాలను నడపరాదని ఏసీపీ సముద్రాల శ్రీనివాసాచార్యులు మీడియాకు వెల్లడించారు.



భారీ కేడ్లు ఏర్పాటు చేసిన దృశ్యం



పులిహోర, లడ్డూ ప్రసాదాలను తయారు చేస్తున్న సిబ్బంది

భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు..

ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని యాదాద్రిక్షేత్రానికి విచ్చేసే భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. క్షేత్ర సందర్శనకు విచ్చేసే భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తులకు విక్రయించే ప్రసాదాలు.. పంపిణీ ప్రసాదాలు..అన్నప్రసాదాల వితరణలతో పాటు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాం. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులకు ఆదేశించాం. అనుబంధ పాతగుట్ట ఆలయంలోనూ భక్తులకు ప్రత్యేక ఏర్పాటు చేశాం. దర్శనం, ప్రసాదాలు.. అన్నప్రసాదాల వితరణలు కొనసాగుతాయి.

- నరసింహమూర్తి, అనువంశిక ధర్మకర్త

బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

మోత్కూరు, డిసెంబరు 31: కేంద్ర ప్రభుత్వం బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, జిల్లా టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యుడు చౌగోని సత్యం గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి, యువజన, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం తాలుకా అధ్యక్షుడు అవిశెట్టి అవిలిమల్లు, ఉపసర్పంచ్ గనగాని నర్సింహా, గుండగోని రామచంద్రు, అడ్డగూడూరు శీల కుమార్, కనుకు రాజు, తండ సత్యయ్య, బుర్ర సంతోష్, పల్లెపాటి యుగంధర్, అక్బర్, పద్మ, నిర్మల, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

స్వాగత సభను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దళితశక్తి నాయకులు

మోత్కూరు, డిసెంబరు 31: దళితశక్తి ప్రోగ్రాం వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ చేపట్టిన మహాకాలినడక యాత్ర మంగళవారం భువనగిరి చేరుకుంటున్న సందర్భంగా ఏర్పాటు చేస్తున్న స్వాగత బహిరంగ సభకు మహా ఆదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని దళితశక్తి ప్రోగ్రాం మండల ఇన్‌చార్జి మందుల మల్లేష్‌మహరాజ్ కోరారు. ఆదివారం మోత్కూరులో మహా కాలినడక స్వాగత సభ వాల్ పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. సభ ఏఆర్ గార్డెన్స్‌లో మంగళవారం సాయంత్రం 5 గంటలకు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కూరెళ్ల ఎల్లయ్య, జంగ నాగయ్య, గడ్డం సాయికుమార్, చిప్పలపల్లి స్వామి, వెంకన్న, గడ్డం స్వామి, సునీల్, సోమరాజు, జిట్ట సాయికుమార్, వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాలెంల మధు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి మత్స్యకారుడి మృతి

వలిగొండ, డిసెంబరు31:చెరువులో పడి మత్స్యకారుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణాజిల్లా చిన్నతాటినాగపల్లి పాలెం గ్రామానికి చెందిన తిరుమని నాగరాజు(46) స్థానిక రాయిగుంట చెరువులో చేపలు పడుతుండగా, ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడు. తోటి కార్మికుడు వచ్చే సరికి నీటిలో పడి మునిగాడు. వెంటనే బయటికి తీయగా, అప్పటికే మృతిచెందాడు. కుమారుడు ముత్యాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఇంద్రీస్ అలీ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, భార్య ఉన్నారు. మృతదేహాన్ని అంత్యక్రియలకు స్వగ్రామం తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

భువనగిరి క్రైం, డిసెంబరు 31: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణ శివారులో గల డాల్ఫిన్ హోటల్ వద్ద ఆదివారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన శ్రీను, బోణి బైకుపై వరంగల్‌లో గల తమ బంధువుల ఇంటికి వెళ్తుండగా, పట్టణంలోని డాల్ఫిన్ హోటల్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో శ్రీను, బోణికి స్వల్పగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 సిబ్బంది సహాయంతో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు

కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

అడ్డగూడూరు, డిసెంబరు 31: మండలంలోని కంచనపల్లి గ్రామంలో తుంగ కృష్ణయ్య (70) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా ఆయన కుటుంబాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పరామర్శించారు. కృష్ణయ్య భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మండల పార్టీ అధ్యక్షుడు పొన్నాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కంచర్ల చలపతిరెడ్డి, సర్పంచ్ కుకునూరు శంకర్‌రెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరి అంజయ్య, చెరుకు మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహార్‌శైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జీఎస్టీతో రైతన్నపై పిడుగు

పెరిగిన పెట్టుబడులు ▸▸ సంక్షోభంలో వ్యవసాయం ▸▸ ఆందోళనలో రైతన్న





త్రిపురారం, డిసెంబరు31: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి దశాబ్దాలు గడుస్తున్నా.. వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు రాలేదు.. పారిశ్రామిక పెట్టుబడిదారులకు ఊతం ఇస్తున్న పాలకులు అన్నదాతపై ఉదాసీనత అవలంబిస్తున్నారు. అందుకే నేటి తరం పంటల సాగుపై ఆసక్తి చూపడం లేదు.

వ్యవసాయంలో పెట్టు బడులు భారీగా పెరిగాయి. పండిన ధాన్యానికి ధర గిట్టుబాటు రావడం లేదు. సాగులో సంక్షోభం ఏర్పడి దిక్కుతోచని స్థితిలో రైతన్నలు ఉసురు తీసుకుంటున్నారు. అన్ని వస్తువులతో పాటు, పురుగు మందులపై జీఎ స్టీ భారం పడింది.

పన్నుల మోత..

యూరియా కాంప్లెక్స్ ఎరువులు ధరపై జీ ఎస్టీ పెద్దగా ప్రభావం చూపలేదు. పురుగుమందులపై 18 శాతం వరకు జీఎస్టీ పన్ను పెరిగింది. ఐదు వందలు ఉన్న లీటరు పురుగు మందు ధర సుమారు ఆరు వంద రూపాయల వరకు పెరిగింది. దాంతో ప్రతి ఎకరాకు వరి సాగు ఖర్చులు రూ. 3వేలు నుంచి 4 వేలు, ఉత్పత్తి ఖర్చులు క్వింటాకు రూ. 150 వరకు పెరిగాయి. పురుగుమందులు ఎక్కువగా విని యోగించే పత్తి, మిరపవంటి వాణిజ్య పంటల్లో రూ.6-8 వేల వరకు పెట్టుబడులు పెరిగాయి. సాగుకు ఉపయోగించే ట్రాక్టర్లపై ఐదు శాతం వ్యవసాయ పరికరాలపై 18 శాతం పన్నుల భారం పడింది. ఈ పరిస్థితుల్లో వ్యవసాయం చేయడం కష్టతరంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంటకు గిట్టుబాటు ఏదీ..

ప్రతి ఏటా వ్యవసాయంలో భారీగా పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఐదేళ్ల క్రితం ఎకరం వరి సాగుకు రూ. 10-12 వేలు ఖర్చు కాగా, ప్రస్తుతం రూ. 18-20 వేల వరకు పెట్టుబడి అవుతోంది. 2009లో క్వింటా ధాన్యం రూ. 1250 ఉండగా ప్రస్తుతం ఏ - గ్రేడ్‌కు రూ.15వందల పది రూపాయలు, బి-గ్రేడ్‌కు రూ. 1470 లు పలుకుతోంది.. పెట్టుబడితో పోల్చుకుంటే రైతుకు మిగిలేది నామ మాత్రమే. ఎకరం పత్తి సాగుకు రూ. 28వేలు పెట్టుబడి అవుతోందని రైతులు వాపోతున్నారు. ఇక జీఎస్‌టితో సాగు ఖర్చులు భారీగా పెరగనున్నాయి. స్వామి నాథన్ కమిటీ సూచనల మేరకు వ్యవ సాయంలో పెట్టుబడు లకు అనుగుణంగా పంట ఉత్పత్తుల ధర పెంచాలని రైతులు కోరుతున్నారు.

సాగుకు ఊతం ఇవ్వాలి...



వ్యవసాయం తిరోగమన దిశలో ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక రాయితీలు కల్పిస్తే తప్ప పంటల సాగు చేపట్టే పరిస్థితులు లేవు. ఎరువులు, పురుగు మందులపై జిఎస్‌టీ పన్నుల పరిధి నుంచి తొలగించాలి. పండించిన ధాన్యానికి మద్ధతు ధర కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- యగంధర్‌రెడ్డి, రైతు

ఇప్పటికే డబుల్..

పదేళ్లలో ఎరువులు, పురుగు మందులకు యాభై శాతానికి పైగా ధరలు పెరిగాయి. వాణిజ్యం పంటల విస్తీర్ణం పెంపు.. ప్రధాన పంట అయిన వరి సాగుతో పాటు మెట్ట పంటల్లో నారు మడుల నుంచే రసాయనిక ఎరువులు వాడకం పెరిగింది. కాంప్లెక్స్, కంపెనీని అనుసరించి లీటరుకు రూ.వెయ్యి నుంచి 5వేల వరకు పురుగు మందుల ధరలు ఉన్నాయి..



ఒత్తిడిని అధిగమించేందుకు

క్రీడలు దోహదం

- ఎస్పీ డీవీ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

బ్యాటింగ్ చేస్తున్న దృశ్యం

నల్లగొండ క్రైం, డిసెంబరు 31: ఉద్యోగులకు ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు ఎంతో దోహదపడుతాయని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో సిబ్బందికి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీలను ఎస్పీ ప్రారంభించి సిబ్బందితో కలిసి క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో బిజీగా గడిపే పోలీస్ సిబ్బందికి ఏడాదికి ఒక సారి ఇలాంటి పోటీలను నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పోలీస్ శాఖలో కూడా ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారన్నారు. ఇలాంటి పోటీలను సిబ్బందికి ఉపశమనంతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి ఏఎస్పీ పద్మనాభరెడ్డితో కలిసి బహుమతులను అందజేశారు. పోటీల్లో జిల్లాలోని మూడు సబ్ డివిజన్ల సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు సుఖ సంతోషాలతో గడపాలి

సీఎల్పీ ఉప నేత, ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్లగొండ, డిసెంబరు 31 : జిల్లా ప్రజలు నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో గడపాలని సీఎల్పీ ఉప నాయకుడు, సీఎల్పీ ఉపనేత, ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంక్షించారు. జిల్లా ప్రజలు సంపూర్ణ, ఐశ్వర్యాలు కలగాలని మనసారా కాంక్షిస్తున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

యువత అన్ని రంగాల్లో భాగస్వామ్యం కావాలి

నల్లగొండ రూరల్, డిసెంబరు 31: యువతను అన్ని కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బండారు గార్డెన్స్‌లో జరిగిన యువజన సంఘాల సమితి జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని జనవరి 12వ తేదీన గ్రామం, మండలం, జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యువతకు, విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు,వ్యాసరచన, వక్తృత్వ, రంగోలి, మెహెంది పోటీలను నిర్వహించాలని, వీటితో పాటు రక్తదాన శిబిరాలను నిర్వహించాలని అన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ,తృతీయ విభాగాల బహుమతులను ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊట్కూరు వెంకట్‌రెడ్డి, యువజన సంఘాలసమితి జిల్లా ఉపాధ్యక్షుడు అన్నిమళ్ల పురుషోత్తం, రామన్నయాదవ్, మహేష్, అమర్, శ్రీనివాస్, విజయ్, వినాయకరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి



'అష్టాదశ' వర్ణాల అందం

" నూతన ఏడాదిలోకి ప్రవేశించే 2017, డిసెంబర్ 31 రాత్రి ఏం చేయాలి? ఎలా ఎంజాయ్ చేయాలి? అని అంతా దీర్ఘంగా ఆలోచించారు. రాత్రంతా హ్యాపీ న్యూయిర్ అంటూ అరుస్తూ, బైకులు, కార్లపై తిరిగారు. తెల్లవారుజామున ఎప్పుడో పడుకున్నారు.. ఈ రోజు మధ్యాహ్నానికి లేస్తారు. మళ్లీ సాధారణంగానే రోజూ మాదిరిగా ఏ కొత్త పద్ధతీ లేకుండా వచ్చే ఏడాది 31 డిసెంబర్ వరకూ బతికేస్తే.. ఏంటి ప్రయోజనం..? ఈరోజు కొత్తగా.. ఏదైనా చేస్తేనా కదా.. జీవితానికి ఓ అర్థం.. పరమార్థం. జీవితంలో మరో ఏడాది గడిచి.. పోయింది. రూ.కోట్లు కుమ్మరించినా గడిచిపోయిన సమయంలో ఒక్క క్షణాన్ని కూడా వెనక్కు తేలేం. అందుకే ఉన్న సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలనే దానిపైనే దృష్టి సారించాలి.

2018లోకి ప్రవేశించాం.. ఈఏడాది కొన్ని లక్ష్యాలు సగం మందికి ఇప్పటికే సిద్ధమైపోయాయి. ఓ సర్వే ప్రకారం.. మన దేశంలోని నగరాల్లో కనీసం 50శాతం మంది కొత్త ఏడాదిలో అది చేయాలి..? ఇది చేయాలంటూ లక్ష్యాలను నిర్దేశించుకుంటున్నారు. కానీ, కేవలం 10శాతంలోపే వాటిని ఆచరిస్తున్నారు. 30శాతంమంది నెల తిరక్కుండానే వారి లక్ష్యాలను వదిలేస్తున్నారని తేలింది. మిగతా 10శాతం లక్ష్యాలలో ఒకటో రెండో ఆచరించగలుగుతున్నారు. లక్ష్యాలు మరీ భారీగా ఉన్నట్లు నిర్దేశించుకోవడంవల్ల ఫలితం ఉండదు. యథావిధిగా వచ్చే ఏడాదికి బదిలీ అయిపోతాయంతే. అందుకే చిన్నగా.. సులభంగా ఆచరించగలిగేలా ఈ లక్ష్యాలు ఉండాలి. జీవితం సాఫీగా సాగిపోవాలంటే.. ఈ ఏడాది ఆచరించాల్సిన 18 లక్ష్యాలివిగో.."

(భూదాన్‌పోచంపల్లి, కోదాడ రూరల్)

1 ఓ అరగంట నడిస్తే చాలు..

ప్రస్తుతం కొలువులన్నీ స్మార్ట్‌గా మారిపోవడంతో కుర్చీల కు అతుక్కుపోతున్నారు. దీంతో కనీస వ్యాయామం శరీరానికి అందకపోవడంతో ఊబకాయం, కీళ్లనొప్పులు, ఆయాసం వంటివి వస్తున్నాయి. వీటన్నింటికీ.. కేవలం ఓ అరగంట నడకతో ఫుల్‌స్టాప్ పెట్టొచ్చు. నిత్యం ఉదయాన్నే కనీసం అరగంట సమయం నడిస్తే చాలు. లేదంటే.. ఓఅరగంట యోగ, మెడిటేషన్ చేసినా ఫర్వాలేదు. దీనివల్ల శరీరం లోపల ఆరోగ్యంతోపాటూ.. బయట ఒత్తిడినుంచి ఉపశమనం లభిస్తుంది. మానసిక ప్రశాంతతకు అవకాశం ఉంటుంది. ఈ కొత్త సంవత్సరంలోనైనా నడక ప్రారంభించండి. ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండండి.



2 ఈత, సైక్లింగ్, వ్యాయామం



పలు నగరాల్లోనూ ఈ మూడు వ్యాయామాలు తక్కువ ఖర్చుతోనే చేసేందుకు అవకాశం ఉంది. ఇంటి దగ్గర నిత్యం వ్యాయామం చేయడం కుదరని వాళ్ల కాలనీవారితో కలిసి ఓ జట్టుగా ఏర్పడి ఈతకు వెళ్లడం, లేదంటే సైక్లింగ్ చేస్తే మంచిది. వ్యాయామశాలలో చేరాలని ఎన్నో ఏళ్లుగా అనుకుంటున్నా.. చేరని వాళ్లు ఎందరో ఉంటారు. ఇలా వాళ్లు ఈ ఏడాది ఒక్కసారి చేరి చూడండి. అలవాటైతే మానాలన్నా.. మానలేరు. ఇదికూడా ఓ ఆరోగ్యకర వ్యసనంలా మారుతుంది.

3 నూనె ఆహారం తినొద్దు



ప్రస్తుతం ఉన్న జీవనశైలిలో నూనె ఆహారం తినడంవల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే వీలైనంత వరకూ ఉడకబెట్టిన ఆహారపదార్థాలే మంచిది. వీటిలో తక్కువ నూనెలు, ఎక్కువ పోషకాలు ఉండేలా ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. అంతేకాకుండా రోజూ ఒకే సమయాన తినేలా జాగ్రత్తపడాలి. ఎన్ని పనులున్నా తినే సమయాన తప్పక తినాల్సిన అవసరం ఉంది. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలి. వండిన ఆహార పదార్థాలే తినేందుకు లక్ష్యంగా ఉండాలి.

4 వేగం పెరిగితే జీవచ్ఛవం..!



రోడ్లపై ఇటీవల యువకులు బైక్‌లపై గాలికంటే వేగంగా దూసుకెళ్లడం ఎక్కువైంది. అందు కే రాష్ట్ర వ్యాప్తంగా 27వేల రోడ్డు ప్రమాద కేసులు నమోదవ్వగా.. 7600 మంది మృతి చెందారు. రద్దీ ట్రాఫిక్‌లోనూ పాముల్లా మెలితిరుగుతూ వెళ్లిపోతుంటారు. వందలో 99సార్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెళ్లిపోవచ్చు. కానీ, ఒక్కసారి వాహనం అదుపుతప్పినా.. మళ్లీ విన్యాసాలు చేసేందుకు అవకాశం ఉండదు. వాహనాలను వేగంగా నడిపి, మృత్యువాత పడిన వారి తల్లిదండ్రులకే తెలుస్తుంది. వారి బాధేంటో. పోనీ మిగతా వారికంటే ఓ గంట ముందెళ్లిపోతారా.. ? అంటే అదీలేదు. ఏటా యువకులు బైక్ ప్రమాదాల బారిన పడుతున్నారు.


5 మందు తాగి డ్రైవింగ్ వద్దు



ఇటీవల హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై తాగి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. కార్పొరేట్ జీవనశైలిలో పార్టీ లైఫ్ పెరుగుతుండటంతో.. మందు తాగి కార్లు, బైక్‌లపై రోడ్డెక్కుతున్నా రు. దీనివల్ల వారికే కాకుండా రోడ్లపై వెళ్లే సాధారణ పౌరులకూ ప్రమాదం తప్పదు. అందుకే ఈ ఏడాది ఎట్టి పరిస్థితుల్లోనూ.. మద్యం తాగి డ్రైవింగ్ చేయనని ఒట్టేసుకోవాలి. కుటుంబ సభ్యుల కోసమైనా దీనిని ఆచరిస్తే జీవితం సాఫీగా సాగిపోతుంది. మీరు మానేస్తే ఈ సంవత్సరం మీ కుటుంబ జీవినం బంగారుమయం అవుతుందని మరిచిపోవద్దు.

6 మరో లక్ష్యానికి చేయూత

చాలామందికి సమాజానికి ఏదో ఒకటి చేయాలనే ఆలోచన ఉంటుంది. కానీ సమయం లేక దానిని ఆచరించలేక పోతుంటారు. ఇలాంటి వారు పెద్దగా ఓ స్వచ్ఛంద సంస్థను స్థాపించి, దాంతో సేవ చేయాల్సిన అవసరం లేదు. చుట్టూ ఉన్న వారిలో ఏదో ఒక లక్ష్యంతో సాగుతున్న విద్యార్థులు ఎందరో ఉంటారు. వారిలో ఒక్కరికి సాయం చేయ గలిగినా చాలు. వారి లక్ష్యాన్ని చేరుకునేందుకు ఆర్థిక సాయం లేదంటే.. పుస్తకాలు, దుస్తులు, స్టడీ మెటీరియల్, ఫీజులు ఇలా ఏదో ఒకటి చేయొచ్చు. చాలా సంస్థలు ఆన్‌లైన్ వేదికలుగానూ.. చిన్నారులకు సాయం చేయమంటూ కోరుతున్నాయి. వీటిలో ఓ ఉత్తమ సంస్థను ఎంచుకుంటే మీ తరఫున వారే ఓ పిల్లాడిని దత్తత తీసుకుని చదివిస్తారు. మీకు వీలైనప్పుడు వెళ్లి.. ఆ అనాథ, పేద పిల్లలను చూసి మీరు చేస్తున్న సాయం ఎంత మేలు చేస్తుందో తెలుసుకోవచ్చు. ఇలా మరొకరి లక్ష్యానికి చేయూతనివ్వండి.



కొత్త ఏడాది ఆగమనవేళ.. రోజంతా సంబరాలు జరుపుకుంటారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటారు. దీంతోపాటు కాలం విలువ తెలుసుకుని ముందుకు సాగితేనే విజయాలు సాధిస్తారు. కాలాన్ని జారిపోనివ్వకుండా ఒడిసిపట్టుకుని సద్వినియోగం చేసుకుంటేనే బంగారు భవిత.. ఉవ్వెత్తున ఎగిసిపడే ఉత్సాహం.. ఉప్పొంగే ఉత్తేజంతో మదినిండా ఆశలు నింపుకున్న యువతరం ఊహలకు ఈ కొత్త సంవత్సరం రెక్కలు తొడుగుతోంది. ఆశించిన దిశగా తమ జీవితాలను పండించుకునేందుకు అవసరమైన అవకాశాలతో స్నేహహస్తం అందిస్తోంది. ఆలోచన అనే ఆయుధంతో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని ముందుసాగేలా నవతరం ప్రగతికి కొత్తబాటలు వేస్తోంది. నవ్యత, సృజనాత్మకతను పుణికి పుచ్చుకొని కృషి, పట్టుదలతో అవకాశాలను అందిపుచ్చుకుని ఆనందించమని ఆహ్వానిస్తోంది.




7 కొత్తగా ఏదైనా నేర్చుకోండి



డిగ్రీ లేదంటే పీజీ చదివి.. ఏదో ఒక కొలువులో చేరిపోయాక, అంతే కొత్త విషయాలను నేర్చుకోవడం ఆపేస్తారు. జీవితాంతం ఎప్పుడో దశాబ్దాల కిందట నేర్చుకున్న ఆ పరిజ్ఞానంతోనే నెట్టుకొస్తూ ఉంటారు. వారి కొలువుకు అవసరమైన మేరకు మాత్రమే అప్‌డేట్ అవుతుంటారు. కానీ, కొత్తగా మారుతున్న సాంకేతిక, ఆధునిక కళలు, విద్యలు ఎన్నో ఉన్నాయి. ప్రస్తుతం ఎవరో గురువు దగ్గరకు వెళ్లి నేర్చుకోవాల్సిన అవసరం కూడా లేదు. ఆన్‌లైన్‌లో కూర్చుని ఏ యూట్యూబ్‌లోకో వెళ్లినా సరిపోతుంది. సరదాగా మ్యాజిక్ నేర్చుకోవచ్చు. ఓకొత్త భాషలో పట్టు సాధించొచ్చు. సంగీతం సాధన చేయవచ్చు. ఇలా ఒకటి కాదు, రెండు కాదు.. వందల విద్యలు మీ ఇంటి కంప్యూటర్‌లోనే ఉన్నాయి. కాస్త ఆసక్తి ఉంటే చాలు.. మీరు ఓ గొప్ప మెజీషియన్‌గా మారిపోవచ్చు.

8 విలువలు పాటించండి..



"విలువలు లేని జీవితం వృథా.."అంటారు.. నేటికాలంలో ప్రతి ఒక్కరూ స్వార్థంతో విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. తాము బాగుంటే చాలు ఇతరులు ఏమైతే మనకేంటి అంటూ జీవిస్తున్నారు. జంతువు నుంచి మనిషిని వేరుచేసేది పరిణతితో కూడిన ఆలోచన. విలువలతో కూడిన జీవనం.. ఇవి లేని నాడు ప్రతీ మనిషి జంతువుతో సమానం. కాబట్టి ప్రతి మనిషి జీవితంలో విలువలు పాటించడం భాగం కావాలి. ప్రతి మనిషికీ స్వార్థం ఉంటుంది కానీ, ఇతరులను నష్టపరిచేంత స్వార్థం ఉండడం మంచిది కాదు. విలువలు అంటే ఏదో చేయాల్సిన పనిలేదు. ఎవరైనా ఆపదలో ఉన్నవారికి మీ పరిధిలో ఉండే సాయం అందిస్తే చాలు.. అది కూడా విలువలతో కూడిన జీవితానికి నిదర్శనంగా నిలుస్తుంది. కాబట్టి నూతన సంవత్సరం నుంచి మీ పక్కింటి వారో, మీ ఇరుగు పొరుగువారో ఆపదలో ఉండి సహాయం కోరి వస్తే కాదనకండి. మీ చేతనైనంతలో సాయం చేయండి. మీరు చేసే చిన్న సహాయమే వారి జీవితానికి వారి కుటుంబ భవిష్యత్‌కు భరోసా అవుతుంది. ఇలా చేయడం వల్ల వారి మనసుల్లో మీరు పదికాలాల పాటు గుర్తుండిపోతారు.

9 తక్కువ ఖర్చుతో అదుపు



ఎంత సంపాదించినా ఏం మిగలడం లేదంటూ 50శాతం మందికి అనిపిస్తుంది. దీనికి ప్రధానకారణం పెరుగుతున్న జీతానికి తగ్గట్టు.. ఖర్చులు ఎక్కువవ్వడమే. సరైన బడ్జెట్ ప్రణాళిక లేకపోవడం వల్ల చిన్న,మధ్యతరగతి కుటుంబానికి కూడా నెలవారీ రూ.3వేలనుంచి 5వేల వరకూ అదనంగా ఖర్చు అవుతుంది. అందుకే ఏది అవసరం? ఏది అనవసరం? అనేది ముందుగానే నిర్ణయించుకోవాలి. వస్తువులు ఎన్ని ఎక్కువైతే.. అంత భారం పెరుగుతున్నట్లే. అందుకే ఏనెలకు ఆనెల వచ్చే ఆదాయం ఎంత? తిండికి, పిల్లల చదువులకు, ఇంటి అద్దెకు ఎంత ఖర్చు అవుతుందో లెక్కలు వేసుకోవాలి. ఈ మూడు కాకుండా పెడుతున్న ఖర్చంతా ఒకరకంగా వృథానే చిన్నచిన్న సంతోషాలనూ త్యాగం చేస్తే.. ఈ ఖర్చులో చాలావరకూ మిగుల్చుకునే వీలుంటుంది. అందుకే ఈ ఏడాది మొదటినెలనుంచి ఇంటి బడ్జెట్‌పై పట్టు పెంచుకోవాలి.



10 రాత్రి వేళలో సెల్ చార్జింగ్ పెట్టొద్దు



రోజంతా బిజిబిజీగా గడుపుతూ రాత్రి ఇళ్లకు చేరుకునే ప్రతి ఒక్కరూ చేసేపని పడుకునే ముందు సెల్‌ఫోన్‌కు చార్జింగ్ పెట్టడం. మళ్లీ ఉదయాన్నే లేచి చార్జింగ్ తీస్తారు. ఇది మనతో పాటు సమాజానికి ఎంతో నష్టం చేస్తుందనే విషయం చాలామందికి తెలియదు. సెల్‌ఫోన్‌కు కేవలం రెండు గంటల్లో చార్జింగ్ అయిపోతుంది. నాలుగు వాట్ల విద్యుత్ వినియోగం అవుతుంది. కానీ, రాత్రంతా ఉంచేయడంతో కనీసం ఎనమిది గంటలు 24వాట్ల వరకూ విద్యుత్ వినియోగం అవుతుంది. లక్షల మంది సెల్‌ఫోన్ వినియోగించేవారిలో పదిశాతం రాత్రివేళ చార్జింగ్ పెట్టినా విద్యుత్ భారీగా వృథా అవుతున్నట్టే. దీనికితోడు సెల్‌ఫోన్ బ్యాటరీ నిండిపోయాక ఎక్కువ విద్యుత్ చార్జింగ్ పడితే ఒక్కోసారి పేలిపోయే అవకాశమూ ఉంది.

11 సమాజంకోసం.. ఒక మొక్క నాటండి



జీవితంలో ఎన్ని చేసినా.. ఓ మొక్కకు జీవం పోయడంతో సాటిరావు. అందుకే ఈ ఏడాది కొత్తగా ఒక్కొక్కరూ ఒక్కో మొక్కను నాటేందుకు ప్రయత్నించాలి. సొంత ఇల్లు ఉంటే.. ఇంటి సమీపంలో రోడ్ల పక్కన.. అద్దె ఇల్లు అయితే సమీపంలోని పాఠశాలలు, సర్కారు కార్యాలయాల్లో ఓ మొక్కను నాటొచ్చు. దానికి నిత్యం కనీసం ఒక్కసారికైనా నీళ్లు పోస్తే చాలు.. ఓ కొత్త జీవికి ప్రాణంపోసినట్లే. సమాజానికి ప్రాణవాయువును అందిస్తుంది. కాలుష్యాన్ని నివారిస్తుంది. చల్లని నీడనిస్తుంది. మరెన్నో ప్రయోజనాలు అందిస్తుంది. మరెందుకు ఆలస్యం.. ఎవరికి వారుగా జనవరి 1న ఓ కొత్త మొక్కను నాటేయండి మరి.

12 పొదుపే జీవితం

సగం జీవనంలో రూ.లక్ష జీతం వచ్చిన పెద్ద ఉద్యోగమైనా.. రూ.10వేలు సంపాదించే చిన్న కొలువైనా నెలతిరగే సరికి చేతిలో చిల్లిగవ్వ ఉండదు. 80శాతం మంది ఉద్యోగుల పరిస్థితి ఇలాగే ఉంటుంది. ఎప్పుడు జీతం అందుతుందా..? అని ఎదురు చూస్తుంటారు. జీతం అందగానే ఐదు రోజుల్లో ఖర్చయిపోతుంది. అందుకే ఖచ్చితంగా ఈ ప్రమాణం చేయండి. నిత్యం కనీసం రూ.20చొప్పున పొదుపుచేయండి. నెలకు రూ.600, ఏడాదికి 7,200 అవుతాయి. ఏడాది చివరలో దానిని పోస్టల్, ఎల్ఐసీ, టర్మ్ పాలసీల వంటివి ఏదో ఒకదానిలో పెట్టండి. కనీసం 15 ఏళ్లు ఇలా కడితే.. మీరు చేసిన పొదుపునకు రెట్టింపు వస్తుంది. తొలి ఏడాది కట్టిన తర్వాత మధ్యలో ఏదైనా ప్రమాదం జరిగితే పాలసీ డబ్బులు కుటుంబానికి వస్తాయి.



13 కుటుంబానికి ఆసరా



కుటుంబ భారాన్ని మోసే పెద్ద బాగున్నంత వరకూ ఏ సమస్యారాదు. అనుకోని ఘటన ఏదైనా జరిగి, పెద్ద దిక్కును కోల్పోవడం జరిగితే ఆ కుటుంబం రోడ్డున పడుతుంది. వందల కుటుంబాలు ఏటా ఇలాగే రోడ్డున పడి దిక్కులేకుండా మారుతున్నాయి. అందుకే.. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకునే చందంగా.. ఏదో ఒక టర్మ్ పాలసీని ప్రతి కుటుంబం చేయించుకోవాలి. ఎల్ఐసీ సహా పలు బీమా సంస్థలు ఏటా కేవలం రూ.4వేలతో, రూ.12.5లక్షలనుంచి రూ.20లక్షల వరకు టర్మ్‌పాలసీలను అందిస్తున్నాయి. ఇంటి పెద్ద దిక్కుకు ప్రమాదం జరిగితే కుటుంబానికి ఆసరాగా ఈ డబ్బులు వస్తాయి.

14 గుండెల్నిండా.. ఊపిరి పీల్చండి



ఒత్తిడిని పటాపంచలు, చేసే శక్తి మన మనసు, ఊపిరితిత్తుల్లో స్వతసిద్ధంగానే ఉంది. కాబట్టి ఒత్తిడి నిండుకున్నప్పుడు ఊపిరితో దాన్ని బయటకు తోసేసే ప్రయత్నం చేయండి. శ్వాసమీద మనసు లగ్నం చేసి ఒత్తిడిని పారదోలే పనిలో పంచేంద్రియాలను భాగస్వాములను చేయండి. ఈ నూతన సంవత్సరంలో గుండె నిండా ఊపిరి పీల్చి ఆరోగ్యమయమైన జీవితం కొనసాగించేందుకు ప్రయత్నించండి.

15 ఓ ఆహ్లాద యాత్ర



ఏడాదిలో కుటుంబంతో కలిసి ఒక్క పర్యాటక యాత్ర కూడా చేయకుండా జీవిస్తున్న కుటుంబాలు నగరాల్లో 50శాతంపైనే ఉన్నాయి. ఒత్తిడిమయ జీవనంలో సరదాగా ఓ నాలుగురోజులు ఎక్కడికైనా వెళ్లి వస్తే ఆ ఆనందం వర్ణించలేనిది. పిల్లలు వారి జీవితాంతం గుర్తించుకుంటారు. దూరప్రాంతాలకు వెళ్లలేని వారు కనీసం రాష్ట్రంలోని ఆహ్లాదకరంగా ఉండే ప్రాంతాలకు తక్కువ ఖర్చుతోనే వెళ్లిరావచ్చు. అమెరికా, ఆస్ట్రేలియా లాంటి పాశ్చాత్య దేశాల్లో వారాంతాల్లో రెండురోజులు ఆహ్లాదకరంగా కొండకోనల్లో గడిపేందుకు కేటాయిస్తారు. ఆరు నెలలకోసారి మరో దేశానికి వెళ్లి వస్తుంటారు. అదే వారిని మరింత ఉత్సాహంగా పనిచేసేలా చేస్తోంది.

16 వైద్యానికి భరోసా..

ప్రస్తుతం తలనొప్పిగా ఉందని ప్రైవేటు ఆసుపత్రికి వెళితే అన్ని పరీక్షలూ కలిపి రూ.5వేలకు తక్కువ కావు. అదే పెద్ద వైద్యమైతే.. ఆస్తులు అమ్ముకోవాల్సిందే. ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్దామంటే అక్కడి పరిస్థితులు అందరికీ తెలసినవే. అందుకే కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ.లక్షల వైద్యసేవలను అతి తక్కువకే పొందాలంటే.. ఆరోగ్యబీమా తప్పనిసరిగా ఉండాలి. అమెరికావంటి దేశాల్లో ఆరోగ్య బీమా లేనివారుండరు. ఏడాదికి కుటుంబానికి రూ.7,200 వరకూ బీమా సదుపాయం ఉంది. పలు పెద్దపెద్ద సంస్థలు రకరకాల పాలసీలను అందిస్తున్నాయి. వీటిలో ఏదో ఒకటి చేయించుకుంటే.. ఇక ఆరోగ్య సమస్యలు వచ్చినా భయపడాల్సిన పని ఉండదు. ఏ అనారోగ్యం వచ్చినా.. ఆసుపత్రికి అయ్యే ఖర్చును బీమా సంస్థయే చెల్లిస్తుంది. ఏడాది ప్రీమియం చెల్లించినా ఏ అనారోగ్యం రాలేదని, డబ్బులు వృథా అయిపోయాయనే భావన అవసరం లేదు. పదేళ్ల బీమా చెల్లిస్తే రూ.లక్షల లోపే అవుతుంది.



17 డిజిటల్ డైట్



ప్రస్తుతం చదువుకునే సమయం కంటే ఒక గంట ఎక్కువే సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లతో గడుపుతున్నారు. పోనీ ప్రయోజనకరంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుంటున్నారా..? అంటే అదీలేదు. కేవలం కబుర్లతో కాలక్షేపం చేస్తున్నారు. ముక్కూమొఖం తెలియని వారితో పీకల్లోతు ప్రేమలో మునిగి.. తేలుతున్నారు. నిమిషానికో వాట్సప్ మెసేజ్ రానిదే నిద్రరాని వారు ఎందరో. ఈ డిజిటల్ మాయ ప్రస్తుత యువతరాన్ని వారి లక్ష్యాలకు దూరం చేస్తోంది. ఓ సర్వే ప్రకారం ఎనిమిదేళ్ల వయసునుంచే చిన్నారులు ఫేస్‌బుక్ ఖాతాలను తెరుస్తున్నారు. నగరాల్లో రోజుకు కనీసం రెండుగంటలు తక్కువ కాకుండా ఆన్‌లైన్‌లో చాటింగ్ చేస్తూ గడుపుతున్న యువకుల్లో 50శాతం పైనే ఉన్నారు. అంతలా నేటి తరాన్ని డిజిటల్ మాయ కమ్మేసింది. ఈవ్యసనంనుంచి దూరంగా వెళ్లాలన్నా.. కుదరని పని. అందుకే 2018లో జీవితాన్ని సరైన మార్గంలో మార్చేందుకు.. డిజిటల్ డైట్‌ను పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

18 ఒక వ్యసనం వదిలేసి..



మందు, సిగరెట్, మత్తుపానియాలు, ఇంటర్నెట్‌లో విహారం, స్పీడ్ డ్రైవింగ్, జంక్‌ఫుడ్, మసాలా, నూనె ఆహార పదార్థాలు తినడం, బద్ధకం, రాత్రి ఆలస్యంగా పడుకోవడం, ఉదయాన్నే లేవకపోవడం, ఫోన్‌లో గట్టిగా మాట్లాడటం ఇలాంటి చాలా చెడు లక్షణాలు చాలా ఉంటాయి. వీటిలో ఒకొక్కరిలో కొన్ని అలవాట్లు ఉంటాయి. ఈ ఏడాది ఒక చెడు వ్యసనాన్ని వదిలేసేందుకు నిర్ణయించుకోవాలి. దానివల్ల కలిగే ప్రయోజనాలను బేరీజు వేసుకుంటే.. తేలికగానే మానేయొచ్చు. రోజుకు పెట్టే సిగరెట్ ప్యాకెట్ కాల్చేవారు.. రూ.100 ఆదా చేయవచ్చు. నెలకు రూ.3వేలు.. ఏడాదికి రూ.36 వేలు. ఈ డబ్బులతో కుటుంబానికి అవసరమైన ఆరోగ్య, బీమాను, రూ.25లక్షల ప్రమాద బీమాను చేయవచ్చు. క్యాన్సర్ నుంచి దూరమవొచ్చు.

2018 ప్రతి నిత్యం వసంతమే ఈ కొత్త సంవత్సరం

ADVT Feature

Define population and community

Jr. Inter Botany



Y.Somaprasad Reddy
Senior Faculty

CHAPTER-13
ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes.
Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు సోదరి కొడుకు - మేనల్లుడు
సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి సోదరుడి కుమారుడు - మేనల్లుడు
స్త్రీ అయినప్పుడు సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్‌డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్
నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు' అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?

ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?

ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్ఆర్ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్‌రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.
జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018
ఫిల్మ్ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ & స్ర్కీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యాక్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్ర్కీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.
టీవీ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

చౌటుప్పల్

నిరుద్యోగ సమస్యలపై నిరసన దీక్ష

భూదాన్‌పోచంపల్లి, డిసెంబరు 31 : పోచంపల్లి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం ఆవరణలో ఆదివారం బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యలపై నిరసన దీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల బీజేవైఎం అధ్యక్షుడు రావుల యాదగిరి, ఎన్నం శివకుమార్, సుర్కంటి రంగారెడ్డి, వనం యశ్వంత్, శ్రీధర్, లింగస్వామి, నికిల్, కానపురం నవీన్‌రెడ్డి, రామచంద్రం, వినయ్‌చారి, వినోద్, శ్రీరాములు శివ, సత్యం పాల్గొన్నారు.


దీక్షలో పాల్గొన్న నాయకులు

సమాచారం


పూజల్లో పాల్గొన్న స్వాములు

లక్కారంలో మహాపడిపూజ

చౌటుప్పల్ రూరల్ డిసెంబరు 31: లక్కారంలోని శ్రీశ్రీ బ్రహ్మంగారి దేవాలయంలో అయప్ప భక్తులు ఆదివారం అయప్ప మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం అయప్ప భక్తులు ఇరుముడులు కట్టుకొని శభరియాత్రకు బయలు దేరారు. కార్యక్రమంలో కానుగు చెన్నయ్య, కానుగు జంగయ్య, బొబ్బిళ్ళ మురళి, వెంకటేశం, ఆకుల అర్జున్, కానుగు సాయి, శేఖర్‌లు పాల్గొన్నారు.

శబరిమలైకి బయల్దేరిన అయ్యప్పమాలధారులు

భూదాన్‌పోచంపల్లి, డిసెంబరు 31 : ఆదివారం భూదాన్‌పోచంపల్లి మండలం నుంచి అయ్యప్పభక్తులు శబరిమలైకి తరలివెళ్లారు. మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇరుముడితో అయ్యప్ప మాలధారనకర్తలు శబరిమలైకి బయల్దేరారు. కార్యక్రమంలో గురుస్వాములు బొబ్బల మల్లారెడ్డి, గంగపురం వెంకటేష్, బొడిగె లింగస్వామి, రేపాక జగన్‌గుప్తా, కీర్తా సం.ఈవ, డోలక్ రాజు, శివచారి, కట్కూరి లింగస్వామి, సబ్బుగాని శంకర్, గుణిగంటి శేఖర్, దయాకర్‌రెడ్డి, శ్రవణ్‌కైలాస్ పాల్గొన్నారు.


క్షీరాభిశేకం చేస్తున్న నాయకులు

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

చౌటుప్పల్ రూరల్ డిసెంబరు 31: దివ్యాంగుల వివాహాలకు ప్రభుత్వం 50వేల నుంచి లక్ష రూపాయలకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం తంగడపల్లిలో దివ్యాంగులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముటుకులోజు దయాకారచారి, అరిగే శ్రీనివాస్, పాలకూర్ల విష్ణు, బడేటి సత్యనారాయణ, మహేశ్వరి, అరుణ, వర్కాల మధు, యాదయ్య, రామాచారి, సుగుణమ్మ, లక్ష్మీ, బుచ్చమ్మ, రేణుక, బియ్య సత్యనారాయణలు పాల్గొన్నారు.

నూతన శోభ..

చౌటుప్పల్, డిసెంబరు 31: చౌటుప్పల్ పట్టణవాసులు 2017కు వీడ్కోలు చెప్పి, 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఆదివారం రాత్రి మహిళలు ఇళ్ల ఎదుట రంగురంగుల ముగ్గులు వేశారు. అనేక చోట్ల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొయ్యలగూడెం పద్మజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యం లో 2018 సంవత్సరపు క్యాలెండర్‌ను అవిష్కరించారు.


చౌటుప్పల్‌లో కేక్ కట్ చేస్తున్న వెలుగు సిబ్బంది


కేక్‌లు కొనుగోలు చేస్తున్న ప్రజలు




క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలి

వలిగొండ, డిసెంబరు 31: ఇంటర్మీడియెట్ కళాశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వెంటనే అందించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు గర్దాసు మనోహర్, వేముల జైపాల్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదిఆవరం సంఘం కార్యాలయంలో 10వ పట్టణ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని, ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తూ, ఫీజుల దోపిడీ నియంత్రణకు పటిష్టమైన చట్టాలను చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గన్నెబోయిన ఉదయ్, ఉమేష్, గంజి మహేష్, భాస్కర్, బోదాసు చందు, అరవింద్, బొర్రి శివ, ఎస్‌కె.సయ్యద్, ఎండీ.ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గర్దాసు మనోహర్


చౌటుప్పల్ కు చేరిన పాదయాత్ర

మహా ఆదిగలలో చైతన్య స్ఫూర్తి

చౌటుప్పల్ టౌన్, డిసెంబరు 31: మహా ఆదిగలలో చైతన్య స్ఫూర్తిని కల్పిస్తున్నామని దళిత శక్తి పోగ్రామ్ వ్యవస్థాసకులు విశారదన్ మహారాజ్ అన్నారు. దళిత్ శక్తి ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర శనివారం చౌటుప్పల్ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా పాదయాత్ర నిర్వహాకుడు విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ జంబూద్వీప ధర్మాన్ని బోదించి సాంస్కృతిక విలువల ఆదారంగా మహా ఆదిగలలో అమ్ముడుపోని వ్యక్తిత్వ నిర్మాణమేపాదయాత్ర ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో యాత్ర సమన్వయకర్త దుర్గా ప్రసాద్, మీడియా కన్వీనర్ శ్రీనివాస మహారాజ్, స్థానిక నాయకులు సైదులు, నరేందర్, లింగస్వామి,అంబేద్కర్, రాజు, నర్సింహ్మా, మహేష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌రెడ్డి సేవలు మరువలేనివి : టీడీపీ


శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం, డిసెంబరు 31: తెలుగు దేశం పార్టీ బలోపేతానికి అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి జక్కలి అయిలయ్య అన్నారు. మండలంలోని లచ్చమ్మగూడెం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల మృతిచెందాడు. ఆదివారం గ్రామంలో శ్రీనివాస్‌రెడ్డి దశదినకర్మ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుమారుడు అలుగుబెల్లి పురుషోత్తంరెడ్డి, జిల్లా నాయకులు కరంటోతు భిక్షపతి నాయక్, ఏర్పుల సుదర్శన్, కుక్కల నర్సింహ పాల్గొన్నారు.


సీడీని ఆవిష్కరిస్తున్న నాయకులు

జనసేన పాటల సీడీ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం, డిసెంబరు 31: సంస్థాన్ నారాయణపురంలో ఆదివారం జనసేన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. జనసేన పార్టీ సిద్దాంతాలు, లక్ష్యాలపై రూపొందించిన పాటల సీడీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రచయిత సుక్క రామనర్సింహ్మా, నిర్మాత దుబ్బ నవీన్, జనసేన నాయకులు శివనేత, రవి, కాయితీ నర్సింహ్మా, ఎర్రగోని భాస్కర్, గుర్రం సంతోష్, బొప్పతి సిద్దార్థ పాల్గొన్నారు.

తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

వలిగొండ, డిసెంబరు 31: మండలకేంద్రంలో శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో తైక్వాండో క్రాడాకారులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి గుర్రాల కృష్ణ మాట్లాడుతూ తైక్వాండో క్రీడ వల్ల ఆత్మరక్షణ, మానసిక ఉల్లాసానికి విద్యా ఉద్యోగాలలో సర్టిఫికేట్ ఉపయోగపడుతోందని తెలిపారు. కార్యక్రమంలో గందమల్ల స్వామిరాజు, మీసాల పరమేశం, శ్రీకాంత్, తకళ్ల స్వామి, అరుణ్, శివ, షాబుద్దీన్, ఉపేందర్, నరేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులకు బెల్ట్‌లు ప్రధానం చేస్తున్న గుర్రాల కృష్ణ

న్యూ ఇయర్ జోష్...



రంగులు, కేక్‌లు కొనుగోలు చేస్తున్న ప్రజలు



- పాత ఏడాదికి వీడ్కోలు.. కొత్త ఏడాదికి స్వాగతం..
- మద్యం దుకాణాల ముందు బారులు
- మటన్ చికెన్‌కు భలే గిరాకీ..
- బేకరీల ఎదుట టెంట్లు వేసి అమ్మకాలు
- నగర శివారు రిసార్టులు..

ఫాంహౌస్‌ల్లో విందులు.. జల్సాలు

- నేడు ఆలయాలకు పోటెత్తనున్న భక్తజనులు

యాదాద్రి, మోత్కూరు, డిసెంబరు 31: ఆంగ్ల సంవత్సరానికి వీడ్కోలు.. స్వాగతాలతో యాదాద్రి భువనగిరి జిల్లాలో యువత న్యూఇయర్ జోష్‌లో మునిగితేలియాడారు.. 2017 సంవత్సరానికి వీడ్కోలు... 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వివిధ వర్గాల ప్రజలు ఉత్సాహంతో సందడి చేశారు. సంవత్సరాంతానికి వీడ్కోలు పలుకుతూ ఆదివారం విందులు.. వినోదాలు.. జల్సాల ఉత్సాహంగా సంబురాలు నిర్వహించుకున్నారు. అర్ధరాత్రి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.. కేక్‌లు కట్ చేసి పరస్పర శుభాకాంక్షలు అభినందనలు తెలపుకున్నారు.. సోమవారం ఉదయమే కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలని కోరుకుంటూ ఆలయాల్లో బారులుతీరనున్నారు. న్యూఇయర్ భక్తుల రద్దీ కోసం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీనారసింహస్వామి ఆలయంతో పాటు ప్రధాన ఆలయాల్లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వైన్స్‌ల ఎదుట బారులు... మాంసానికి భలే గిరాకీ

కొత్త సంవత్సర సంబురాల్లో మద్యానికి అత్యంత ప్రాధాన్యం పెరిగింది. దీంతో అర్ధరాత్రి వరకు మద్యం, మాంసంతో విందులు చేసుకోవడానికి సాయంత్రం నుంచే అన్ని వర్గాల వారు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో భువనగిరి, చౌటుప్పల్, యాదగిరిగుట్ట, ఆలేరు, మోత్కూరు, బీబీనగర్, వలిగొండ, పోచంపల్లి వంటి పట్టణాల్లో వైన్సుల ఎదుట బారులుతీరారు. భువనగిరి పట్టణంలో కొన్ని మద్యం దుకాణాలు మద్యం అమ్మకాలకు ఆఫర్లు ప్రకటిస్తూ బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఇక మాంసం, చికెన్‌కు కూడా గిరాకీ పెరిగింది. భువనగిరి పట్టణంలో చికెన్ దుకాణాలు కూడా అమ్మకాల కోసం పోటీపడి ధరలు తగ్గించి విక్రయించాయి. న్యూఇయర్ వేడుకల కోసం కేక్ అమ్మకాలు కూడా బాగా పెరిగాయి. భువనగిరి పట్టణంలోని బేకరీల ఎదుట ప్రత్యేకంగా షామియానాలు వేసి.. రకరకాల కేక్‌లను విక్రయించారు. అమ్మకాలు పెంచుకునేందుకు బేకరి యాజమానులు కేక్‌లపై ఆఫర్లు పెట్టారు. మోత్కూరులో కిలో కేక్‌పై అరకిలో ఐస్‌క్రీం, అరకిలో కేక్‌పై 100 ఎంఎల్ ఐస్‌క్రీంలు, కూల్ డ్రింక్‌లతో పాటు ప్రతి కేక్ కొనుగోలుపై ఒక కూపన్ ఇచ్చి నూతన సంవత్సరం సందర్భంగా డ్రా తీసి మొబైల్ ఫోన్లు గెలుచుకునే ఆఫర్ ఇవ్వడంతో న్యూ ఇయర్ కేక్‌లు పెద్దఎత్తున కొనుగోలు చేశారు.

రిసార్టులు, ఫాంహౌస్‌ల్లో విందులు, జల్సాలు..

యాదాద్రిభువనగిరి జిల్లాలోని నగర శివారు ప్రాంతాలతో పాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట పట్టణ పరిసరాల్లో న్యూఇయర్ సందర్భంగా పెద్దఎత్తున విందులు, వినోదాలు నిర్వహిస్తున్నారు. నగరశివారు మండలాలైన బీబీనగర్, పోచంపల్లి, భువనగిరి మండలాలతో పాటు యాదగిరిగుట్ట పరిసరాల్లోని రిసార్టుల్లో ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. అదే విధంగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లోని ఫాంహౌస్‌ల్లో కూడా యువత న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారు. అర్ధరాత్రి వరకు ఆడుతూ.. పాడుతూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించుకున్నారు. అయితే న్యూఇయర్ వేడుకల కోసం ఎక్సైజ్ శాఖ నుంచి అధికారికంగా బీబీనగర్ మండలానికి చెందిన రెండు రిసార్టులు, యాదగిరిగుట్ట పరిసరాల్లోని ఒక రిసార్టు మాత్రం అనుమతులు తీసుకున్నట్లు తెలిసింది.

పోలీసుల ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు

న్యూఇయర్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకున్నారు. బహిరంగంగా మద్యం తాగితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చర్యల కోసం రహదారులపై బ్రీత్ ఎనలైజర్లతో తనిఖీలు ముమ్మరం చేశారు. రాయిగిరి- భువనగిరి రహదారిపై ప్రత్యేకంగా బారికేడ్లు ఏర్పాటు చేసి వాహన తనిఖీలు జరిపారు.

కనుమరుగైన గ్రీటింగ్స్

గతంలో నూతన సంవత్సరం సందర్భంగా బంధువులు, స్నేహితులకు రకరకాల గ్రీటింగ్ కార్డులు పంపేవారు. అప్పుడు గ్రీటింగ్ కార్డుల అమ్మకాలు జోరుగా సాగేవి. ఇప్పుడు సెల్‌ఫోన్ల పుణ్యమా అని గ్రీటింగ్ కార్డులకు కాలం చెల్లిపోయింది. సెల్‌ఫోన్లలో మెసేజ్‌లు, రకరకాల వీడియోల ద్వారా సందేశాలు పంపుతూ శుభాకాంక్షలు చెబుతున్నారు.



2018 ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన



ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక ఫ్లెక్సీలు



వైన్ షాపుల ఎదుట ఆఫర్ల ఫ్లెక్సీ

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడిగా నర్సింహులు ఎన్నిక



నర్సింహులు

ఆలేరు, డిసెంబరు 31: ఆలేరు పట్టణానికి చెందిన మంగ నర్సింహులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాలోని రాయిగిరిలో రెండు రోజులు జరిగిన పార్టీ జిల్లా ప్రథమ మహాసభలు సందర్భంగా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లా కమిటీలో ఆయనకు ప్రాధాన్యమిస్తూ రెండో సారి పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని జిల్లాలో బలోపేతం చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. ప్రజా సమస్యలపై స్పందించి ఉద్యమాలు చేపడుతామన్నారు. ఆయన నియామకంపై పార్టీ మండల నాయకులు పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

బీసీ కులాలకు రూ.10కోట్లు ఇవ్వాలి

- బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహగౌడ్

భువనగిరిరూరల్, డిసెంబరు 31: గొల్ల కురుమల మాదిరిగా తెలంగాణలోని 67 బీసీ కులాలకు పది ఎకరాల స్థలం కేటాయించి రూ.10కోట్ల నిధులు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం భువనగిరిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఓట్లు వేసే యంత్రాంగాలు వినియోగించకుండా, వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను అందజేయాలని అన్నారు. బీసీ కులాలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి ప్రత్యేక ప్యాకేజీని ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు, బీసీ మహిళా ఉపాధ్యక్షురాలు రత్నపురం పద్మ, నాయకులు కొడారి వెంకటేశం, బెండ శ్రీకాంత్, కాల్య నాగరాజు, మాయ శివాజీ, బాలశంకర్, ఖరీం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



మృతి చెందిన పాడిగేదె

విద్యుదాఘాతానికి గురై పాడిగేదె మృతి

తుర్కపల్లి, డిసెంబరు 31: మండలంలోని గంధమల్ల గ్రామంలో ఆదివారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ పాడిగేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన శాగర్ల యాదగిరికి పాడిగేదె తెల్లవారుజామున తమ వ్యవసాయ బావి వద్ద మేత కోసం వెళ్లింది. ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. రూ.50వేల ఆర్థికనష్టం జరిగినట్లు బాధిత రైతు వాపోయాడు.

దాబా హోటల్‌లో మంటలు

భువనగిరి క్రైం, డిసెంబరు 31: ప్రమాదవశాత్తు ఓ దాబా హోటల్‌లో మంటలు వ్యాపించి పైకప్పు కాలిపోయింది. ఈ సంఘటన ఆదివారం పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా వద్ద చోటు చేసుకుంది. ఫైర్‌స్టేషన్ అధికారి రాఘవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా సమీపంలో గల సాయిగణేష్ ఫ్యామిలీ దాబా ముందు భాగంలో వంట పొయ్యి బట్టి ఏర్పాటు చేశారు. బట్టీకి ఏర్పాటు చేసిన పొగ గొట్టం నుంచి వచ్చే మంటలు ఎక్కువై పైనున్న రేకుషీట్లు కాలిపోయాయి. హోటల్ యాజమాని సమాచారం మేరకు ఫైర్‌సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా ఆర్పివేశారు. సుమారు రూ. 25వేల ఆర్థిక నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

యాదాద్రిరూరల్, డిసెంబరు 31: నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో జనవరి 6, 7 తేదీల్లో టీఎమ్మార్పీఎస్ నిర్వమించే రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్‌ను ఆదివారం గుట్టలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు బూడిద సురేందర్ మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని మాదిగ ఉపకులాల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి శిక్షణ తరగతులు ఎంతో దోహదపడుతాయని అన్నారు. ఎస్సీ వర్గకరణ సాధించే వరకు ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మీసాల ఉప్పలయ్య, చింతకింది రాజశేఖర్, వద్దిగల్ల నర్సయ్య, కొమ్ముల నర్సింహులు, శ్రీకాంత్, లక్ష్మీనర్సయ్య, నవీన్, జంగ మత్సగిరి, శేషి పాల్గొన్నారు.

సమాచారం



● **యాదాద్రి**

ఉదయం : 3.00: ఆలయం తెరుస్తారు, 3.30: సుప్రభాతం, 4.00: తిరువారాధన, 4.30: బాలభోగం, 5.00: తిరుప్పావై, పొంగలి నివేదన, 5.00: సర్వదర్శనాలు, 7.30: నిజాభిషేకాలు, 8.15: సమస్రనామార్చనలు, 9.00: ఉభయ దర్శనాలు, **మధ్యాహ్నం :** 1.00 రాజభోగం, మహానివేదన, 1:30 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.



● **సాగర్**

నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం	590.00 (అడుగులు)
ప్రస్తుతం	543.10 (అడుగులు) (194.86 టీఎంసీలు)


నీటి విడుదల

ఎడమ కాల్వ	7194 క్యూసెక్కులు
కుడి కాల్వ	9540 క్యూసెక్కులు
జలవిద్యుత్ కేంద్రం	95 క్యూసెక్కులు
ఎస్ఎల్బీసీ	2200 క్యూసెక్కులు
రివర్స్ పంపింగ్	3575 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో	22761 క్యూసెక్కులు
ఇన్ఫ్లో	5529 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం	869.90అడుగులు




● **మూసీ**

నిల్వ సామర్థ్యం	645 అడుగులు
ప్రస్తుతం	645 అడుగులు
ఇన్ఫ్లో	20 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో	655 క్యూసెక్కులు



● **పులిచింతల**

పూర్తిస్థాయి నిల్వ	45.7 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	6.06 టీఎంసీలు
ఇన్ఫ్లో	636 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో	4227 క్యూసెక్కులు



● **శాలిగౌరారం**

శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు కాగా, 18 అడుగులుగా నమోదైంది.

కొత్త ఏడాదిపై.. కోటి ఆశలు



గంధమల్ల రిజర్వాయర్ ప్రతిపాదిత ప్రదేశం

- అసంపూర్తి పథకాలకు మోక్షం కలిగేనా..?!
- కాళేశ్వరం గోదావరి జలాలు.. మూసీ ప్రాజెక్టులతో సాగునీరు
- మిషన్ భగీరథతో తాగునీరు..
- యాదాద్రి గర్భాలయంలో నారసింహుడి దర్శనాలు
- భువనగిరి ఖిల్లాకు రోప్వే పనులు

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

తీపి.. చేదు పాత జ్ఞాపకాలను విడిచిపెట్టి 2017 వెళ్లిపోతోంది.. అభివృద్ధి వైపు అడుగులలతో.. కొన్ని ప్రాజెక్టులు.. శంకుస్థాపనలు.. అసంపూర్తిగా ఉండగానే 2018 వడివడిగా వచ్చింది.. కోటి ఆశలతో.. కొత్త ఏడాదికి స్వాగతిస్తూ సన్నద్ధమయ్యారు.. మౌలిక సదుపాయాలు, వసతులతో పాటు మెరుగైన జీవన పరిస్థితులకు కొత్త ప్రాజెక్టులు వస్తాయనే కొత్తకొత్త ఆశలు.. అసంపూర్తి ప్రాజెక్టులకు ఈ ఏడాదిలో నైనా మోక్షం కలిగుతుందనే... ఆకాంక్షలతో కొత్త సంవత్సరం సరికొత్త ఆశలు రేకెత్తిస్తూ ముందు.. ముందు అంతా.. మంచి కాలమే.. అనే ఉత్సాహంతో 2018లోకి అడుగిడుతోంది కొత్తగా ఏర్పాటైన యాదాద్రి భువనగిరి జిల్లా.. పరిపాలనా సౌలభ్యం కోసం కొత్తగా ఏర్పాటైనా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో అధికారులు, సిబ్బంది కొరత.. జిల్లా కార్యాలయాలకు సొంత భవనాలతో సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంతో పాటు సాగునీటికి గోదావరి, మూసీ జలాలు, ఉపాధి అవకాశాల కోసం కొత్త పరిశ్రమలు, వైద్య సదుపాయాలకు నిమ్స్లో పూర్తిస్థాయి వైద్య సేవలతో పాటు ఎయిమ్స్ ప్రాజెక్టులు అందివస్తాయని ఆశిస్తున్నారు.. విద్య, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల స్థాయి ఆలయంగా అభివృద్ధి పనులు పూర్తిచేసుకుని స్వామివారి గర్భాలయ దర్శనభాగ్యం భక్తులకు కలుగుతుందని ఆశిస్తున్నారు.

కాళేశ్వరం గోదావరి జలాలు.. మూసీ ప్రాజెక్టులతో సాగునీరు

జిల్లాలో ప్రధాన సమస్య సాగునీరు. జిల్లాలో సాగునీటిని అందించడానికి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గంధమల్ల వద్ద 9.86 టీఎంసీలు, బస్వాపూర్ వద్ద 11.39 టీఎంసీల రిజర్వాయర్ల నిర్మాణానికి ప్రతిపాదించారు. 2017లో ఈ ప్రాజెక్టు కోసం రూ.2,525 కోట్ల అంచనాల వ్యయంతో రిజర్వాయర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచారు. భూసేకరణకు సర్వేలు సాగుతున్నాయి. అయితే ప్రభుత్వం రిజర్వాయర్లు పూర్తి చేయకున్నా.. కాల్వల ద్వారా 2018 జూన్ నాటికి గోదావరి జలాలు అందిస్తామని ప్రకటిస్తున్నారు. అదే విధంగా జిల్లాలోని మూసీ పరివాహక ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు సాగునీటి మళ్లింపు కోసం జిల్లాలోని బునాదిగాని, పిల్లాయపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వల ఆధునికీకరణ, విస్తరణకు ప్రతిపాదించారు. ఈ పనుల కోసం రూ.285 కోట్లతో టెండర్లు పిలిచి. రబీ సీజన్కు మూసీ పరివాహక ప్రాంతంలో క్రాప్ హాలీడేను కూడా ప్రకటించారు. 2017లో సాగునీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం నిధుల మంజూరు, టెండర్ల ప్రక్రియ పూర్తికావడంతో 2018లో ఈ ప్రాజెక్టులు పూర్తయి.. సాగునీరు అంది బీడు భూములు పచ్చటి పంటలతో సస్యశ్యామలమవుతాయనే అశలు వెల్లివిరుస్తున్నాయి.

బీబీనగర్ నిమ్స్ ఐపీ సేవలు అందేనా..?!



ఇప్పటి వరకు జిల్లాలో అంతంత మాత్రమే అందుబాటులో గల వైద్య సదుపాయాలు కొత్త సంవత్సరంలో మెరుగుపడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.. బీబీనగర్ నిమ్స్లో 2016లో ఓపీ సేవలు ప్రారంభం కావడంతో.. 2017లో ఇన్పేషంట్ సేవలు, బోధన ఆసుపత్రి, పరిశోధన సంస్థలను అందుబాటులోకి తీసుకువస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకాలేదు. అయితే పూర్తిస్థాయి ఐపీ వైద్య సేవల కోసం ప్రభుత్వం 425పోస్టులను మంజూరు చేయడమే కాకుండా.. అందుకు అవసరమైన పరికరాలను సమకూర్చడానికి నిధులు మంజూరు చేయడంతో నిమ్స్లో 2018లోనైనా ఇన్పేషంట్ సేవలు అందుతాయని ఆశిస్తున్నారు.

పరిశ్రమలు.. ఉపాధి అవకాశాలు...

హైదరాబాద్ సమీప ప్రాంతాలతో ఏరాటైన జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు.. ప్రభుత్వ పరంగా రాయితీలు.. కొత్తకొత్త ప్రాజెక్టులు కొత్త సంవత్సరంలో ఆరంభమై.. వేల కుటుంబాల్లో వెలుగు నింపుతాయని భావిస్తున్నారు. చౌటుప్పల్, భువనగిరి, బీబీనగర్ పారిశ్రామిక కారిడార్, భువనగిరి డ్రైపోర్టు వంటి భారీ ప్రాజెక్టులు 2017లో ప్రతిపాదనలతోనే ఊరించాయి. పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా నగరానికి సమీపంలోని యాదాద్రి భువనగిరి జిల్లాకు పరిశ్రమలు వచ్చి.. 2018లోనైనా ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని జిల్లా నిరుద్యోగ యువత ఆశిస్తోంది.

సంస్థాగత ఎన్నికల హడావుడి..

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం.. కొత్త ప్రభుత్వం ఏర్పాటు తర్వాత తొలిసారిగా స్థానిక సంస్థలకు ఎన్నికలు 2018లో జరుగనుండటంతో రాజకీయంగా హడావుడి పెరగనుంది. హైదరాబాద్ నగరానికి సమీపంలోగల జిల్లాలో రియల్ఎస్టేట్, పరిశ్రమల విస్తరణ అవకాశాలు ఎక్కువగా ఉన్నందున సర్పంచ్ పదవులకు గల ప్రాధాన్యతతో రాజకీయంగా అత్యంత ప్రాధాన్యం ఏర్పడనుంది. పంచాయతీ ఎన్నికల్లో పట్టుతోనే.. రాబోయే సార్వత్రిక ఎన్నికల విజయావకాశాలు మెరుగవుతాయనే భావనతో రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకలాపాలను ముమ్మరం చేసి రాజకీయ వేడి పుట్టించే అవకాశం ఉంది.

యాదాద్రి నృసింహుడి గర్భాలయ దర్శనం..



యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఈ ఏడాది నిర్మాణం పూర్తిచేసుకుని భక్తులకు స్వామివారి గర్భాలయ దర్శనభాగ్యం కలుగుతుందని భావిస్తున్నారు. 2017 దసరా నాటికి ప్రధాన ఆలయం పూర్తిచేస్తామని ప్రకటించినా పనుల జాప్యంతో జూన్ 2018 నాటికి పొడిగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో యాదాద్రి పునర్నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నందున.. ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక క్షేత్రంగా యాదాద్రి దివ్యక్షేత్రం తెలంగాణ రాష్ట్రానికి ఆధ్యాత్మిక నగరిగా విరాజిల్లడానికి సిద్ధమవుతుందని భక్తులు భావిస్తున్నారు. అదే విధంగా జిల్లాలోని చారిత్రక భువనగిరి, రాచకొండ కోటలు పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయని భావిస్తున్నారు. ముఖ్యంగా చారిత్రక భువనగిరి ఖిల్లాపైకి రోప్వే పనులు 2018లో ప్రారంభమవుతాయని ఆశిస్తున్నారు.

ఇంటింటికి తాగునీరు అందించే మిషన్ భగీరథ..



ఓ వైపు మూసీ.. కాలుష్యం.. మరోవైపు ఫ్లోరిన్ ప్రభావంతో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న జిల్లా ప్రజానీకానికి 2018లో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో మొదటిదశలోనే జిల్లాలోని 700కు పైగా ఆవాస ప్రాంతాలకు తాగునీటిని అందించేందుకు ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల్లోని 569 ఆవాస ప్రాంతాలకు గోదావరి నీటి సరఫరా ట్రయల్ రన్ పూర్తి చేశారు. మిగతా ప్రాంతాల్లో కూడా పైప్లైన్, ఇంట్రా పనులు తుది దశకు చేరుకున్నాయి. జిల్లాలో పూర్తిస్థాయిలో రక్షిత మంచినీటిని 2018లో మొదటి త్రైమాసికంలోనే ఇంటింటికి అందించడం ఖాయమని జిల్లా అధికార యంత్రాంగం ధీమా వ్యక్తం చేస్తున్నారు.

శ్రీరామావతారంలో.. యాదాచలేశుడు



శ్రీరామావతారంలో స్వామివారు

యాదాద్రి టౌన్, డిసెంబరు 31 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో ఆలయ ప్రాశస్త్యం కోసం నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాల్లో మూడో రోజు ఆదివారం యాదాద్రి నారసింహుడు శ్రీరామావతారంలో భక్తజనులకు దర్శనమిచ్చారు. ఋత్వికులు, అర్చకులు, వేదపండితులు ఆలయ మండపంలో హోమపూజలు, నాలాయిర దివ్య ప్రబంధ, వేద పఠనాలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాల మధ్య స్వామివారి అలంకార సేవను బాలాలయంలో ఊరేగించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింప చేసి ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం వేళ స్వామివారిని శ్రీ వేంకటేశ్వరస్వామి అలంకారంలో దివ్యమనోహరముగా అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. ఆళ్వారాదులు తిరువేంకటపతిని స్తుతించిన తీరును, ఆపద మొక్కులవాడుగా యాదాచలేశుడు కరుణా కటాక్షాలతో భక్తులను అనుగ్రహిస్తున్నాడని ఆచార్యులు వివరించారు. ఈ పూజా పర్వాలను స్థానాచార్యులు సందుగుల రాఘవాచార్యులు, ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కారంపూడి నర్సింహాచార్యులు అర్చక బృందం, వేద పండితులు, రుత్వికులు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఎన్.గీతారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. స్వామివారికి ఆదివారం భక్తుల నుంచి వివిధ విభాగాల ద్వారా 13 లక్షల 81 వేల 259 రూపాయల ఆదాయం సమకూరింది.

ఘనంగా ధనుర్మాస పూజలు

శ్రీలక్ష్మీనరసింహుడి సన్నిధిలో ఆదివారం వేకువజామున ధనుర్మాస మహోత్సవాలు ఘనంగా జరిగాయి. గోదాదేవిని విశేష రీతిలో సేవలో అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్టింప చేసి తిరుప్పావై పాశురాల పారాయణం చేశారు. గోదాదేవి అనుగ్రహించిన పాశుర వైభవంలో 16వ పాశుర విశిష్టతను ఆచార్యులు భక్తులకు వివరించారు.

స్వామి సేవలో ప్రముఖులు

యాదాద్రీశుడిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములు, కమ్యూనికేషన్ ఏఎస్పీ ప్రణీత్కుమార్, జెన్కో డైరెక్టర్ అశోక్కుమార్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, పీజేఈఆర్ కుమారుడు విష్ణువర్ధన్రెడ్డి వేర్వేరుగా స్వామిని దర్శించుకొని పూజలు చేపట్టారు.



యాదాద్రి పురవీధుల్లో భక్తుల సందడి



ఎమ్మెల్యే విష్ణువర్ధన్రెడ్డికి ఆశీర్వచనం



365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మన కిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండా దానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసినవారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలిసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలిసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा




సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



— — దారి కనుక్కోండి



రంగులు వేయండి

పొడుపు కథలు


పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.



బొమ్మ గీయండి

జంబ్లింగ్‌వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....

జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS



చుక్కలు కలపండి

సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్

దైవచింతనతో ముక్తి మార్గం

›› సిద్ధగురు రమణానంద మహర్షి

భువనగిరి రూరల్, డిసెంబరు 31 : దైవచింతన, ఆధ్యాత్మికత, భక్తిభావంతోనే ముక్తి మార్గం లభిస్తుందని సిద్ధగురువు రమణానంద మహర్షి అన్నారు. భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులోని శివశక్తి అనుగ్రహమహ పీఠంలో ఆదివారం షిర్డీసాయి శతాబ్ది ఆరాధనోత్సవాన్ని పురస్కరించుకొని హోమ పూజల కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. నిజమైన ఆధ్మాత్మికత తోనే మనిషిలోని అహంకారం నాశనమవుతుందన్నారు. మనిషి ప్రాపంచిక పరంగా ఓడిపోతే ఆధ్యాత్మికంగా గెలుస్తారన్నారు. శిష్యులు చేసే ప్రతి పనికి గురువువద్ద ఫలితం ఉంటుందన్నారు. వేద మంత్రాల సత్యజ్ఞానం ఎలాంటిదో సిద్ధగురు మాటలు అలాంటివేన ని ప్రవచనం ద్వారా భక్తులకు ఉద్బోధించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, మాతా విజయలక్ష్మీ, భవాని, శివాని, భక్తులు పాల్గొన్నారు.



హోమం చేస్తున్న రమణానంద మహర్షి



హోమంలో పాల్గొన్న భక్తులు

జిల్లా అభివృద్ధికి సమగ్ర ప్రణాళికపై బహిరంగ చర్చ

సీపీఎం జిల్లా మహా సభల్లో తీర్మానాల ఆమోదం

యాదాద్రి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో సాగు, తాగునీరు, విద్యా, వైద్యం, ఉపాధి, భూ నిర్వాసిత, కాలుష్య సమస్యలపై సమగ్ర ప్రణాళికను రూపొందించి ప్రజలతో బహిరంగ చర్చ జరపాలని సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభ డిమాండ్ చేసింది. ఈనెల 28,29,30 తేదీలల్లో భువనగిరి శివారులోని రాయిగిరిలో జిల్లా ప్రధమ మహాసభలు జరిగాయి. ఈ మహాసభల్లో ప్రతినిధులు జిల్లాలోని పలు సమస్యలపై చర్చించి తీర్మానాలు ఆమోదించారు. నిమ్స్, ఎయిమ్స్, సీసీఎంబీ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య దోరణిని నిరసించారు. వీటి సాధనకు జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టాలని తీర్మానించారు. భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించకుండా పనులు చేపడితే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఉద్యోగులకు సీపీఎస్ విధానం రద్దు చేయాలని, కేజీటూపీజీ ఉచిత విద్యను అందించాలని, విద్యా కమిషన్ నియమించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల చట్టం అమలు చేయాలని, జిల్లాలోని పరిశ్రమల్లో స్థానిక యువతకే ఉద్యోగాలు కల్పించాలని కోరారు. శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పీజీ, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, మండలానికి రెండువేల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. వృత్తిదారులకు పెన్షన్, వృత్తి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నక్కలగండి ఎత్తిపోతల పథకం వెంటనే పూర్తి చేసి జిల్లాకు సాగునీరు అందించాలని. జిల్లా కేంద్ర అభివృద్ధికి తక్షణమే రూ.200 కోట్లు మంజూరీ చేయాలని, హెచ్ఎండీఏ పరిధిలో భూ నిషేదం ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలు ఆమోదించారు.